నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | ఫిబ్రవరి 10, 2025 | www.navatelangana.com

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆరు గ్యారంటీలతో పాటు, ఏడవ హామీ ప్రజాస్వామిక హక్కులను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 20న హైదరాబాద్‌లో వేలాదిమందితో భారీ సభ నిర్వహిస్తున్నట్టు ఆపార్టీ రాష్ట్ర నాయకులు ఎం.డేవిడ్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్‌లో చలో హైదరాబాద్ సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర, ఇఫ్టూ జిల్లా కార్యదర్శి బొమ్మిడినగేష్, గజ్జి రవి, మామిడోజు వెంకటేశ్వర్లు, చెరుకు సైదులు, పిట్టల అనిల్, సోమయ్య పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్

నవతెలంగాణ-కేతెపల్లి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య విమర్శించారు. ఆదివారం కేతేపల్లి మండలంలోని బొప్పారం గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ పేదలు, కార్మికులు, దళితులు, మధ్యతరగతి ప్రజలకు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకుండా అన్యాయం చేసే విధంగా ఉందని చెప్పారు.ఇది పేద మధ్యతరగతి ప్రజల బడ్జెట్ కాదు ధనిక వర్గాలకు అనుకూల మైనదన్నారు.ఈ బడ్జెట్‌కి వ్యతిరేకంగా రేపు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు అందరూ కదిలి రావాలని,ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గుండగాని భాగ్యమ్మ, సుంకరి సత్తయ్య, నీలం సైదులు, చెరుకు పెద్దయాదయ్య, వీరమల్లు పాల్గొన్నారు.

నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నామినేషన్లకు తెర

- 11న పరిశీలన 13న ఉపసంహరణ
- ఇప్పటివరకు 18 నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలో 12 జిల్లాలలో 191 మండలాల్లో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నామినేషన్ల ఘట్టం నేటితో ముగుస్తుంది. ఈ నెల 3న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ ఎనిమిదో తేదీ వరకు కొనసాగింది. శని,ఆది వారాలు సెలవులు కావడంతో 10 తేదీ చివరి రోజుగా సోమవారం నామినేషన్ ప్రక్రియ కొనసాగనున్నది.. 12 జిల్లాల పరిధిలో జరిగే వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ కేంద్రంగా నల్లగొండ కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా బాధ్యతలో కొనసాగుతున్నారు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా శుక్రవారం వరకు 18 మంది అభ్యర్థులు 23 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు నల్గొండ కలెక్టర్ , వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు.

11న పరిశీలన 13న ఉపసంహరణ

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నామినేషన్ల పరిశీలన 11న నిర్వహించారు 13వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ జరగనున్నది.

ఇప్పటివరకు నామినేషన్లు దాఖలు చేసిన వారు ఇలా.



ప్రజావాణి పార్టీ తరపున వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన లింగిడి వెంకటేశ్వర్లు వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి రెండవ రోజైన మంగళవారం(4.2.2025) ఏలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు.మూడవ రోజైన బుధవారం (5.2.2025) నల్గొండకు చెందిన పన్నాల గోపాల్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేశారు. ఆరవ తేదీన నామినేషన్లు వేసిన వారిలో ప్రజావాణి పార్టీ తరపున లింగిడి వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని, స్వతంత్ర అభ్యర్థులుగా అర్వ స్వాతి, చాలిక చంద్రశేఖర్‌లు చెరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

ఏడవ తేదీననామినేషన్లు వేసిన వారిలో భారతీయ జనతా పార్టీ నుండి పులి సరోత్తమ్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. తక్కిన 12 మంది అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు .వారిలో ఏలే చంద్రమోహన్, ఎస్. సుందరరాజ్, దామెర బాబురావు, పూల రవీందర్, తలకోల పురుషోత్తం రెడ్డి ,డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, చాలిక చంద్రశేఖర్, కంటే సాయన్న, జంగిటి కైలాసం, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిలు ఒక్కో నామినేషన్ దాఖలు చేశారు పింగిలి శ్రీపాల్ 2 సెట్లు, అలుగుబెల్లి నర్సిరెడ్డి 3 సెట్ల నామినేషన్లను స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు.

నేడు పీఆర్టీయూ అభ్యర్థి పూల రవీందర్, రెబల్ అభ్యర్థులు, నామినేషన్ వేయడానికి సన్నాహాలు

పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం బలపరిచిన అభ్యర్థి పూల రవీందర్ , రెబల్ అభ్యర్థిగా శ్రీపాల్‌రెడ్డి ఇప్పటికే స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసినప్పటికీ నేడు ఉపాధ్యాయులతో ర్యాలీగా వెళ్లి మరొకసారి నామినేషన్ వేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆదివారం గట్టుపల్ మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ఈ బడ్జెట్ ఆదానీ, అంబానీలకు మేలు చేసే విధంగా ఉందని, ఆర్ఎస్ఎస్, కార్పొరేట్ శక్తులు దేశ ప్రయోజనాలను, బడ్జెట్‌ను తమకు అనుకూలంగా నిర్ణయించే స్థాయికి మోడీ ప్రభుత్వం దిగజారిందని తెలిపారు. ఈ బడ్జెట్‌లో విద్య, వైద్యంపై బడ్జెట్‌లో కేటాయింపులు జరగలేదని, అత్యధికంగా పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీలో నిధులను పూర్తిగా తగ్గించి పేదల నోట్లో మట్టి కొట్టిందని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు, కూటమి భాగస్వామ్య పక్షాల రాష్ట్రాలకు బడ్జెట్లో కేటాయింపులు తప్ప మిగతా రాష్ట్రాలకు కేటాయించలేదని, బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందన్నారు. హైదరాబాదు నుండి విజ యవాడ వెళ్లే రైలు సింగిల్‌లైన్ కారణంగా నాలుగు ఐదు గంటల సమయం పడుతుందని అందుకని అనేక సంవత్సరాలుగా డబుల్ ట్రాక్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శులు కర్నాటి సుధాకర్ పెదగాని నరసింహ కర్నాటి వెంకటేశం, కక్కునూరి నగేష్, పసుపుల చెన్నయ్య, బొబ్బల చంద్రయ్య, కర్నాటి యాదయ్య, రైతుసంఘం నాయకులు ముసుకు బుచ్చిరెడ్డి, డీవైఎఫ్ఐ నాయకులు పసుపుల ఏడుకొండలు, ఖమ్మం అబ్బయ్య, దుబ్బాక శంకరయ్య, మొద్దుగాలయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.మున్సిపల్ వర్కర్స్ పట్టణ కమిటీ సమావేశం ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో పేర్ల సంజీవ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం మాట్లాడుతూ 2వ పీఆర్సీలో కనీస వేతనం రూ.26,000లుగా నిర్ణయించాలని, ఆలోపు ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్లుగా రూ.21వేల వేతనం అమలు చేయాలని, మొదటి వారంలో వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబుల్ బెడ్రూం, ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిస్తూ తేది: 13-07-2020న సర్క్యులర్ ఇచ్చారు. కానీ తేది: 02.02.2024న మెమో నెం:6603 ఇచ్చాక అనేక మున్సిపాల్టీలలో కార్మికుల స్థానంలో రీప్లేస్మెంట్ చేయడంలో అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తక్షణమే సవరణ చేసి సర్క్యులర్ జారీ చేయాలని కోరారు.స్వచ్ఛ ఆటోకార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించి వారి సేవలను కొనసాగించాలని, ప్రతినెలా అద్దె రూపంలో చెల్లిస్తున్న (ఇయంఐ) రూ. 10,000లను నేరుగా స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అవుట రవీందర్ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంపాయీస్ యూనియన్ నాయకులు పందుల లింగయ్య, జీడిమెట్ల నర్సింహా, సుధాకర్, గదారి రమేష్, ఇస్రం పాండు, చెట్టిపల్లి రాజు, పెరిక భిక్షం, దాసరిరాజు, కత్తుల సావిత్రి, గదరి మంజుల తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ హైస్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలకేంద్రంలోని స్థానిక మహాత్మ హైస్కూల్‌లో శనివారం అంగరంగ వైభవంగా స్వ పరిపాలన పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు పిల్లలే స్వయంగా ఉపాధ్యా యులుగా అధికారులుగా అనధికారులుగా రాజకీయ నాయకులుగా వివిధ పాత్రలు పోషించి ఆకర్షణీయమైన వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమంగా బోధించిన ఒక్కరోజు ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులకు, వివిధ పాత్రలు పోషించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొప్పు వాణి లింగస్వామిగౌడ్ మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులన్నారు. విద్యార్థిదశ నుంచే తమ కర్తవ్యాన్ని , బాధ్యతలను గుర్తించి చక్కగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి దేశానికి మంచి పేరు తెచ్చి ఆదర్శంగా నిలవాలన్నారు. ముఖ్యంగా మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సరైన ప్రణాళికతో సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచి ఫలితాలతో బంగా రుభవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. తదనంతరం విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోరాటాల పురిటిగడ్డలో విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్



పోరాటాల పురిటిగడ్డలో విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు.దొడ్డి కొమురయ్య భవనంలో ఫిబ్రవరి 19 ,20 తేదీలలో నల్లగొండ పట్టణ కేంద్రంలో నిర్వహించే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు.అనంతరం జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్‌తో కలిసి మాట్లాడారు.నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సుదీర్ఘంగా చర్చించి గత సంవత్సర కాలం పాటు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన విద్యార్థి ఉద్యమాలను నెమరు వేసుకుంటూ సాధించిన విజయాలు జరిగిన లోటుపాట్లను అధిగమించడం కోసం భవిష్యత్ కార్యాచరణ నిర్దేశించుకోవడం కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిఆపరు.ఈ నల్గొండలో జరిగే జిల్లా మహాసభలకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతినిధులు సుమారు 200 మంది ఈ మహాసభల్లో పాల్గొనబోతున్నారన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఇటీవల కాలంలో అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ముఖ్యంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్రలు నిర్వహించామన్నారు. వసతిగృహ విద్యార్థులకు సొంతభవనాలు కట్టించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరుగుతున్న ఫుడ్‌పాయిజన్లపై, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయాంబర్స్‌మెంట్ కోసం జిల్లా కలెక్టరేట్‌లో విద్యార్థి మహాగర్జనలు, క్లాక్ టవర్ సెంటర్లో దీక్షలతో ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో నల్లగొండ జిల్లా విద్యారంగం అభివృద్ధి కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సమరశీల రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కొంచెం కావ్య, నకిరేకల్ డివిజన్ కార్యదర్శి ముసుగు రవీందర్, నల్గొండ డివిజన్ ఉపాధ్యక్షులు కిరణ్, సాయి, స్పందన, సిరి, పావని, మున్నా ప్రశాంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బండ సాగర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



కక్కిరేణి గ్రామంలోగల శ్రీ మహాలక్ష్మి శ్రీమన్నారాయణ దేవాలయం ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ నిర్వహించిన కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఘనంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బండ సాగర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, తుమ్మలగూడెం మాజీ సర్పంచ్ దాసరిరాజు, కంబాలపల్లి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు సత్తిరెడ్డి, వంగాల శ్రీను, కృష్ణారెడ్డి, వర్రె శ్రీను, ఆవుల సైదులు, వర్రెమల్లయ్య దాసరిపుల్లయ్య, భగవంతురెడ్డి, మల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి,గ్రామస్తులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలకై త్రిపుల్ ఆర్



- రోడ్డు మరమ్మతులు
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు త్రిపుల్ ఆర్ కార్యక్రమం ప్రారంభించి జాతీయ, రాష్ట్రీయ రహదారుల, ఆర్ అండ్ బి పంచాయతి రాజ్ రోడ్డు గ్రామాల మధ్య నుంచి వెళ్లే 109 గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల ప్రజలు , వాహనదారులు రోడ్డు దాటుతున్న క్రమంలో అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రమాదాల నివారణకు ఆర్ ఆర్ ఆర్ నూతన కార్యక్రమం ద్వారా సంబంధిత పోలీస్ అధికారులు,రోడ్డు సేఫ్టీ వింగ్, పోలీస్ కళా బృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని. ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదివారం తెలిపారు. జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 41 బ్లాక్ స్పాట్ గుర్తించి ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా గతంలో నల్లగొండ నుంచి చౌటుప్పల్ వెళ్లే ఎం డి ఆర్ ఎన్టీఆర్ రోడ్డు కాంచనపల్లి గ్రామ శివారులో ఉన్న ఏఎంఆర్ ప్రాజెక్ట్ కాలువ బ్రిడ్జి పై ఇరువైపులా సేఫ్టీ గోడ లేనందున తరుచూ అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతాన్ని జిల్లా ఎస్పి గుర్తించి సంబంధిత అధికారులుతో ప్రమాదాల నివారణకు ఇరువైపుల గోడ నిర్మించారు. అలాగే మునుగోడు నుంచి నార్కట్ పల్లి ఆర్ అండ్ బీ రోడ్డులో గల సింగారం గ్రామ శివారులో ఉన్న మూల మలుపు వద్ద బావిలో వాహనాలు పడి ప్రమాదాలు జరుతుండగా అట్టి ప్రదేశాన్ని గుర్తించి సంబంధిత అధికారులతో బావిని పూడిపించి ప్రమాదాలు జరగకుండా నివారణా చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే మాల్ నుంచి మల్లేపల్లి రాష్ట్రీయ రహదారి పై తొమ్మిది మూలమలుపుల వద్ద కంపచెట్ల ఉండడం వాహనదారులకు వల్ల కనిపించకపోవడం కారణంగా తరుచూ ప్రమాదాలు జరుగుతుండగా అట్టి ప్రదేశాన్ని గుర్తించి సంబంధిత అధికారులతో తొలగించడం జరిగింది. అలాగే మల్లపల్లి నుంచి కొండబీమన పల్లి ఉన్న జాతీయ రహదారి పై మూల మలుపుల వద్ద ఉన్న కంపచెట్లు తొలగించి మరియు వేగా నియంత్రణ చర్యలు,చూచిక పలకలు ఏర్పాటు చేయడం జరిగిందనీ ఇంకా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ ఈ సందర్భంగా తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

బైక్ గేదెను ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఇతరులు తెలిపిన వివరాల ప్రకారం గుర్రంపోడు మండలం మొండికాని గూడెం గ్రామానికి చెందిన చింతల కృష్ణ తండ్రి లచ్చయ్య వయసు 25 సంవత్సరాలు హైదరాబాదులో ఇంటర్నెట్ కనెక్షన్ లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు ఆదివారం తన పల్సర్ బైక్ పై స్వ గ్రామానికి వస్తుండగా మార్గ మధ్యలో గల గుమ్మడవెల్లి గ్రామం వద్దకు రాగానే సాయంత్రం 6 గంటల సమయంలో గేదలు రోడ్డు దాటుతున్న సమయంలో బైకు ఒకసారిగా గేదెను ఢీకొనడంతో బైక్ పై ఉన్నటువంటి కృష్ణకు గాయాలు కాగా వెంటనే 108 వాహనంలో దేవరకొండ ఆసుపత్రికి తరలించగా చికిత్స అందిస్తున్న సమయంలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇట్టి విషయంపై కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తిని వివరణ అడగగా ప్రమాదం జరిగినట్లు పూర్తి సమాచారం అందలేదని మాకు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

నెలాఖరులోగా పశుగణన పూర్తి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈ నెల ఆఖరులోగా 21 జాతీయ పశుగణన పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎస్ఎంఎ ఖాద్రీ కోరారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటరినేరీయన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా 2025 దైనందిన డైరీ, క్యాలెండర్ జిల్లా అధ్యక్షులు ఎండి. అజీముద్దీన్, కార్యదర్శి ఎం.ఎ.జానీ పాష ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్ఎంఎ .ఖాద్రి, సహాయ సంచాలకులు డాక్టర్. విశ్వేశ్వర్ రావ్, జిల్లా టీఎన్జీఓ కార్యదర్శి జె.శేఖర్రెడ్డి ఆవిష్కరించారు. డివిఎహెచ్‌ఓ మాట్లాడుతూ 21వ పశుగణను ఈ నెల 28 వరకు పూర్తి చేయాలని ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. టీఎన్జీఓస్ కార్యదర్శి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మూగజీవాలకు సేవ చేసే పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ శాఖకు గుర్తింపును తీసుకుని వస్తున్నారని కొనియాడారు.పి అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యోగుల ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా టీఎన్జీవోస్ జిల్లా సంఘం అధ్యక్షులు ఎస్ మురళి సారధ్యంలో పనిచేస్తుందని వివరించారు. ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు అజీముద్దీన్, జానీపాష మాట్లాడుతూ జిల్లా టీఎన్జీవోస్ సారధ్యంలో అన్ని శాఖల ఫోరమ్స్, యూనిట్స్ క్రియాశీలకంగా పని చేస్తున్నాయని, అనునిత్యం ఉద్యోగులకు అం దుబాటులో ఉంటూ, ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం శ్రమించే సంఘం టీఎన్జీవోస్ సంఘమని వివరించారు. కార్యక్రమంలో వెటర్నరీ ఫోరం సహాధ్యక్షులు డి.సుజాత, కోశాధికారి డి. నాగరాజు యాదవ్ ఉపాధ్యక్షులు డి.జీవన్ ప్రకాష్, జనార్దన్, స్వాతి జ్యోతిలత, లక్ష్మణరావు, సంయుక్త కార్యదర్శులు నిర్మల, సమీన, అరుణ, కార్యవర్గ సభ్యులు అనిత, హుస్సేన్, భానుశ్రీ, రాజశేఖర్, జిల్లా పారావెట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బీజేపీ ఆఫీస్ ముందు నిరసన

- పార్టీ నిబంధనలకు విరుద్ధంగా బీజేపీ జిల్లా అధ్యక్షుని నియామకం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



జిల్లాకేంద్రంలోని బీజేపీ ఆఫీసులో ఉపాధ్యాయ ఎమ్మెల్సీల శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండి సంజయ్ కేంద్ర సహాయ హోం శాఖ మాత్యులు పార్టీ ఆఫీసులో ఉండగానే బండార్ ప్రసాద్ నేతృత్వంలో క్రియాశీల కార్యకర్తలు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు.ఎన్నో ఏండ్లుగా పార్టీని నమ్ముకుని పిలిపిచ్చినా విజయవంతం చేయడానికి కృషి చేశామన్నారు. కానీ నేడు క్రియాశీల సభ్యత్వం లేని వ్యక్తికి అధ్యక్షుడిగా నియమకం చేశారన్నారు. ఎన్నిక కావాలంటే పార్టీలో క్రియాశీల సభ్యత్వం తప్పనిసరి అని నిబంధనలను గుర్తు చేశారు. అదేవిధంగా వయస్సు కూడా 45 ఏండ్లకు పైబడి ఉండాలన్నారు. కనీసం ఇప్పుడు ఎంపికైన అధ్యక్షుడిగా నాగం వర్షిత్‌రెడ్డికి క్రియాశీల సభ్యత్వం లేనందున జిల్లా పార్టీ అధ్యక్షుడిగా అనర్హుడని ప్రకటించాలని కోరుతూ పార్టీ ఆఫీసు ముందు నిరసన తెలిపారు. పార్టీ పెద్దలు చర్చించినా ఫలితం లేక పోయింది. రానున్న రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య నాగిరెడ్డి, జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అశోక్‌రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలంలోని ఎడవల్లి గ్రామానికి చెందిన అలుగుబెల్లి అశోక్‌రెడ్డి ఆదివారం అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంపూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న బత్తుల ఉషయ్య



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని మాంద్ర-కక్కిరేణి గ్రామ శివారులో కొలువై ఉన్న శ్రీ పట్టాభి రామాలయం అనంతస్వర్ణగిరి శ్రీమహాలక్ష్మి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉషయ్య శ్రీరామదాసు సేవాసమితి-స్వర్ణగిరి వ్యవస్థాపక అధ్యక్షులు, చిన్నతుమ్మలగూడెం మాజీ ఎంపీటీసీ ఉండ్ర భాగ్యమ్మ-లింగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ అంజిరెడ్డి, చిప్పలపల్లి మాజీ ఉపసర్పంచ్ రాంబాబు, మాంద్ర గ్రామ శాఖ అధ్యక్షులు దొండ రమేష్, పల్లె నరేందర్‌రెడ్డి, బొడిగె స్వామి, విశ్వనాధుల గణేష్, సోమనబోయిన మచ్చగిరి, బింగి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన చిరుమర్తి యాదయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలం లోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన వట్టి అమరేందర్‌రెడ్డి అనిత కుమార్తెల పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చిరుమర్తి యాదయ్య పాల్గొని చిన్నారులను ఆశీ ర్వదించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉగాది కవి సమ్మేళనం పురస్కారాల ప్రదానం

నవతెలంగాణ-చండూరు

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం, పురస్కారాల ప్రదానం నల్లగొండలో ఘనంగా నిర్వహించనున్నట్లు చండూరు సాహితీ మేఖల ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య ప్రధాన వ్యవహర్త మంచుకొండ చిన్న భిక్షమయ్య, నిర్వాహకుడు మద్దోజు సుధీర్‌బాబు ఆదివారం చండూరులో ప్రకటించారు. మూడు దశాబ్దాలుగా నిరంతరాయంగా నల్లగొండలో, హైదరాబాదులో ఉగాది కవి సమ్మేళనం, వివిధ సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాలు చండూరులో ఘనంగా నిర్వహిస్తున్నామని, తెలిపారు. దాశరథి అగ్నిధార ప్రచురించిన చండూరు సాహితీమేఖల తెలుగు ఉభయ రాష్ట్రాల స్థాయిలో కవితలు, పద్య గేయ రచన పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గలవారు 9396610639 నెంబర్ కు మార్చి 31 లోగా వాట్సప్ ద్వారా తమ రచనలను పంపాలన్నారు.విజేతలకు చండూరులో జరిగే సాహితీ మేఖల వ్యవస్థాపకులు అంబటిపూడి వెంకటరత్నంశాస్త్రి జయంతి సందర్భంగా అందజేస్తామన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
సోమవారం | ఫిబ్రవరి 10, 2025 | www.navatelangana.com

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని కోడూరు గ్రామానికి చెందిన చంచల అనురాధ మృతి చెందారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబీకులను పరామర్శించారు.. అదేవిధంగా లోయపల్లి గ్రామానికి చెందిన ఆరే అనురాధ, చెడేచిన్న జానయ్యలు మృతి చెందారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబీకులకు పరామర్శించారు. అనంతరం రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు సామ అభిషేక్ రెడ్డి, చెంచల సోమయ్య పలువురు నాయకులు ఉన్నారు.

కోదాడకు కోడ్ వర్తించదా ?



నవతెలంగాణ-కోదాడటౌన్

ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నప్పటికీ అధికారులు ఫ్లెక్సీలను తొలగించకుండా చోద్యం చూస్తున్నారు. కోదాడ పట్టణంలో అన్నిచోట్ల ఫ్లెక్సీలను తొలగించడంతోపాటు విగ్రహాలకు ముసుగులను తొడిగినప్పటికీ కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఫ్లెక్సీలు మాత్రం అధికారులు తొలగించలేదు. స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంపై మొదటినుంచి ఆమె అసహనం వ్యక్తం చేశారు. అసలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దంటూ నాయకులకు చెప్పినప్పటికీ నాయకులు ఎమ్మెల్యే పై పార్టీ పైన అభిమానంతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కూడా నాయకుల అభిమానాన్ని కాదనలేక మౌనంగా ఉన్నారు.కానీ అధికారులు ఎలక్షన్ కోడ్ ఉన్న సమయంలో ఫ్లెక్సీలను తొలగించాల్సి ఉన్నప్పటికీ తొలగించకపోవడం పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్యాంప్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

రుణమాఫీ కోసం రైతుల ఎదురు చూపులు

- అరకొరగా రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్న ప్రభుత్వం
- రూ.లక్ష లోపు ఉన్న రుణాలు మాఫీ కాలేదంటూ ఆరోపణలు



నవతెలంగాణ-మునగాల

ప్రభుత్వ రుణమాఫీ కోసం రైతులు వెయ్యికళ్లతో ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం నాలుగు విడతలుగా రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించింది. రుణమాఫీ సమాచారాన్ని తెల్సుకునేందుకు రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఇంకా అనేక మందికి రుణమాఫీ కాకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. తమకు అర్హత వున్నా రుణమాఫీ ఎందుకు వర్తించలేదని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం అరకొరగా రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందని మండలంలోని విజయ రాఘవాపురం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రూ.2లక్షల అప్పు మాఫీ అటుంచితే లక్షలోపు రుణాలు కూడా మాఫీ కాలేదని తెలుపుతున్నారు. అసలు తమకు రుణమాఫీ అవుతుందా లేదా అనే అనుమానాలు పలువురు రైతులను వెంటాడుతున్నాయి. మాఫీ విషయమై ఏ అధికారిని ప్రశ్నించినా పొంతన లేని సమాధానాలు చెబుతున్నా రని ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ రు ణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు కు నోచుకోలేదని విమర్శిస్తున్నారు. అర్హులైన రైతులకు కూడా రుణాలు ఎందుకు మాఫీ కావటం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. రెండు లక్షలకు మించి అప్పు వున్నా 2లక్షల వరకు మాఫీ చేస్తామని, మిగిలిన రుణం రైతులే చెల్లించుకోవాలని తెలిపిన ప్రభుత్వం మాట మార్చిందని మండిపడుతున్నారు. గ్రామానికి చెందిన సుంకర పిచ్చయ్య అనే రైతు తనతో పాటు అతని భార్య కుమారుడు పేరు మీద వేరు వేరుగా రేపాల కెనరాబ్యాంకులో అప్పుతీసుకున్నారు. తన పేరుతో 1లక్షా 80వేలు, భార్య పేరుమీద రూ.1లక్షా 70వేలు, కుమారుని పేరు మీద రూ.2లక్షల అప్పు తీసుకున్న కుటుంబంలో ఒక్కరి కూడా రుణమాఫీ కాలేదని తెలిపారు. ఇంకా అదే గ్రామానికి చెందిన బిట్టు ప్రభాకర్ మునగాల కెనరా బ్యాంక్‌లో 1లక్షా 60వేలు తీసుకున్నా రుణమాఫీ రాలేదని చెప్పారు. జుట్టుకొండ రామారావు అనే రైతు అతని పేరు మీద 2.50 లక్షలు, కుమారుడు పేరుతో 1లక్ష అప్పు తీసుకున్నా మాఫీ రాలేదని తెలిపారు. ఇంకా జూకూరి రామ లింగయ్య తన పేరుతో 96 వేలు, భార్య పేరుతో 1లక్షా 90వేల రుణం మాఫీ కాలేదన్నారు. గ్రామానికి చెందిన సుంకర సత్యం తన పేరుతో 90వేలు, భార్య పేరుతో మరో90 వేలు రుణం తీసుకున్నా మాఫీ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అనేక మంది రైతులకు రుణమాఫీ రాలేదని పలవురు రైతులు పేర్కొంటున్నారు. తమ వూర్లో ఇంకా యాబైశాతం మంది రుణమాఫీ కాలేదని గుర్తుచేశారు. పాత అప్పులు మాఫీ కాక కొత్తగా రుణాలు అందక రైతులు సతమత మౌతున్నారు. వెంటనే రుణాలను మాఫీ చేసి తిరిగి బ్యాంకుల నుంచి రుణసౌకర్యం కల్పించాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

అప్పు మాఫీ కాలేదు: సుంకర పిచ్చయ్య రైతు.విజయ రాఘవాపురం



మా ఇంట్లో ముగ్గురి పేరు మీద అ ప్పు వున్నా ఒక్కరి కూడా రుణ మాఫీ రాలేదు.కుటుంబంలో ఎం త రుణం తీసుకున్నా 2లక్షల వ రకు రుణమాఫీ చేయాలి.

అయిన వారికే మళ్ళీ మాఫీ: జూకూరి రామలింగయ్య



రైతు గతంలో 2018లో అప్పు మాఫీ అయిన రైతులకే తిరిగి అప్పులు మాఫీ అవుతున్నాయని చెప్పారు అనేక మంది రుణ అర్హత కలిగిన రైతులకు రుణాలు మాఫీ కావటం లేదని ఆరోపించారు.

ఇంట్లో ఇద్దరికి రుణమాఫీ కాలేదు: సుంకర సత్యం రైతు విజయ రాఘవాపురం



నా పేరుతో 90వేలు. నా భార్య పేరు మీద మరో 90 వేలు బ్యాంకు రుణం తీసుకున్నాను. ఇద్దరి అప్పు లెక్కించినా 1లక్షా 80వేలే మరి. కుటుంబంలో ఒక్కరి కూడా రుణ మాఫీ ఎందుకు కాలేదో అర్థం కావటం లేదు.

కొర్రీలు పెట్టడం ఎందుకు: జుట్టు కొండ రామారావు రైతు



ఎన్నికల హామీ లో రెండు లక్షల వరకు రుణ మాఫీ అన్నారు. తర్వాత కొర్రీలు పెట్టడం ఎందుకు అని ప్రశ్నించారు.

అసలైన రైతులకే మాఫీ కాలేదు: బిట్టు ప్రభాకర్ రైతు



అసలైన రైతులకే రుణ మాఫీ కావటం లేదని ఆరోపించారు. అర్హత కలిగిన వారికి అన్యాయం జరిగిందన్నారు. అర్హులైన వారిని గుర్తించి న్యాయం చేయాలని కోరారు.



నకిలీ విత్తనాలు వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

నకిలీ వరి విత్తనాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పెన్‌పహాడ్ మండలం న్యూ బంజారాహిల్స్ తండ గ్రామంలో నకిలీ వరి విత్తనాల వల్ల నష్టపోయిన వరి పంటను తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో నకిలీ వరి విత్తనాలు సప్లై చేయడం మూలంగా వేలాది ఎకరాలలో వరి పంటలు పొట్ట దశలో ఎదుగుదల లేక పంట ఉత్పత్తిని చేయక పోవడంతో రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు పంట పొలాలను సందర్శించి నష్టాన్ని అంచనా వేసి రైతాంగానికి ఎకరాకు 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతు సంగం జిల్లా నాయకురాలు కొప్పుల రజిత, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, రైతులు ధరావత్ అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నిశ్చయ తాంబూలం కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే జూలకంటి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సుందరి వీరరాఘవులు కూతురు నిశ్చయ తాంబూలం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వీరరాఘవుల కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపుతూ కాసేపు ఆయన స్థానిక పార్టీ నాయకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, పార్టీ మండల కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకునికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలం పరిధిలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలేపాక రామచంద్రును ఆదివారం స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ పరామర్శించారు. రామచంద్రు తండ్రి పోలేపాక బిక్షం ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి బిక్షం చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుండగాని మహేందర్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, నరేష్, అమరేందర్, మల్లేష్, మధు, సతీష్ పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాలకు రూ.2 లక్షల చెక్కు అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కోడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ అభిషేక్ రెడ్డి రెండు లక్షల రూపాయల చెక్కును ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట రెడ్డికి అందజేశారు. ఆయన వెంట గుడిపల్లి మధుకర్ రెడ్డి, భైరబోయిన మహారాజు, సైదులు, సోమయ్య, దాసరి సోమయ్య, ఆలయ అర్చకులు రాంబాబు, పవనాచార్యులు, ఆనందాచార్యులు ఉన్నారు.

రత్నమాల జీవితం ఆదర్శనీయం



నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) సాను భూతిపరాలు లకూవరపు రత్నామాల జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలో వాసవి భవన్‌లో రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పారావు అధ్యక్షతన లకుమారపు రత్నామాల ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మాజీ సర్పంచ్‌ల కుమారపు రామయ్య ఆశయాలకు అనుగుణంగా భర్తలకు మారపు వరప్రసాద్ సహకారంతో గ్రామంలో అనేకమంది పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. అంతకు ముందు ప్రజానాట్యమండలి కళాకారులు రత్నమాల శృతి గీతాలు ఆలపించారు. రత్నమాల సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రత్నమాల భర్త కుమారుడు లకుమారపు వరప్రసాద్, లకుమారపు నాగరాజు,మునగాల పీఏసీఎస్ చైర్మెన్ కంది బండ సత్యనారాయణ, కొక్కిరేణి సొసైటీ చైర్మెన్ చందా చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు నల్లపా టి శ్రీనివాస్, కళాకారులు కుడు ముల ఏడుకొండలు, రాంబాబు, సాయి,కళ్యాణ్, కుటుంబ సభ్యు లు బంధు మిత్రులు ప్రజలు పాల్గొన్నారు.

మహిళతో సహజీవనం.. కూతుళ్లపై లైంగికదాడి !

- బ్లడ్ టెస్ట్‌తో విషయం వెలుగులోకి !
- నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఓ మహిళతో ఆరేండ్లుగా సహజీవనం చేస్తూ ఆమె కూతుళ్లపై లైంగికదాడికి పాల్పడిన అమానవీయ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉపాధ్యాయుడికి హెచ్ఐవీ సోకడంతో తమపై జరుగుతున్న అకృత్యాలను కూతుళ్ల తల్లికి చెప్పడంతో టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో నిందితునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రానికి చెందిన నిందితుడు స్థానిక హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. అయితే అతడి భార్య చనిపోవడంతో మరో మహిళతో 2018 నుండి సహజీవనం చేస్తున్నాడు. సదరు మహిళకు 19 ఏండ్లు, 15 ఏండ్ల వయసున్న ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. తల్లిలేని సమయంలో ఆమె ఇద్దరు కూతుళ్లపై కన్నేసి గత రెండేండ్లుగా లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ విషయం తల్లికి చెప్తే చంపేస్తానని బెదిరించటంతో వారు మౌనంగా ఉండిపోయారు. అయితే ఇటీవల అతడు బ్లడ్ టెస్ట్ చేయించుకున్నాడు. అందులో అతడికి హెచ్ఐవీ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయం తెలియడంతో పాటు, తమపై అత్యాచారం చేశాడని ఇద్దరు అమ్మాయిలు తల్లికి చెప్పారు. ఈ విషయం తెలిసి షాక్ అయిన సదరు మహిళ గురువారం టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు అతడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం తల్లీ ఇద్దరు కూతుళ్లకు సైతం హెచ్ఐవీ టెస్ట్ చేసేందుకు శాంపిళ్లు సేకరించారు.

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ.. నేడు చలో హైదరాబాద్



- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నేడు (ఫిబ్రవరి 10న) చేపట్టిన చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి కోరారు. ఆదివారం హుజూర్‌నగర్ అమరవీరుల భవనంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బడ్జెట్ ప్రజావ్యతిరేకమైందని కేవలం కార్పొరేటర్లకు అనుకూలమైన బడ్జెట్‌గా ఉందని విమర్శించారు. ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ఈధర్నాలో వేలాదిమంది ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ కోటీశ్వరుల, శతకోటీశ్వర్లు అభివృద్ధి చెందేందుకు ఉపయోగపడుతుందన్నారు.ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలు సరైన తిండి లేక పోషకాహారం లోపం వల్ల రక్తహీనత తో బాధపడుతున్నారని, తెలంగాణా రాష్ట్రం లో మహిళలకు నిధుల కొరత సంక్షేమానికి సిగ్గుచేటన్నారు. ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ఆ చట్టానికి నిధులు కోత విధించిందన్నారు. గ్రామీణ. పట్టణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులుజూలకంటి విజయలక్ష్మి, మేకనబోయిన సైదమ్మ కౌలుదార్ల రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇందిరాల త్రివేణి,ప్రజా సంఘాల నాయకులు శీలం వెంకన్న, పంగా వెంకటి తదితరులు పాల్గొన్నారు.

అమర్‌నాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుడు చిట్యాల అమర్నాథరెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ మాజీ మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి ఐఎన్‌టిపిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేస్తే శాలువలు కప్పి అమర్నాథరెడ్డిని పలువురు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య మేళ్లచెరువు మొక్కంటి పట్టణ ఉపాధ్యక్షులు కోలపూడి యోహాను బాజీ కౌన్సిలర్ జక్కుల శంబయ గుండా రామిరెడ్డి ఎడవెల్లి వీరబాబు కోడి ఉపేందర్ ఎస్కే ముస్తఫా బీసీ నాయకులు రవి కందుల వెంకటేశ్వర్లు పల్లె క్రాంతి కందుకూరి రాము, అనిల్ దుగ్గి వర్మ, పురుషోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ ఉపాధ్యాయులకు 12నెలల జీతం ఇవ్వాలి



- తెలంగాణ ప్రయివేట్ ఉపాధ్యాయ సంఘం వ్యవస్థపాక రాష్ట్ర అధ్యక్షుడు బస్కూరి కేపీ కుమార్

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోని ప్రతి ప్రయివేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు 12నెలల జీతాన్ని యాజమాన్యాలు ఇవ్వాలని తెలంగాణ ప్రయివేట్ ఉపాధ్యాయ సంఘం వ్యవస్థపాక రాష్ట్ర అధ్యక్షుడు బస్కూరి కేపీ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీపియుఎస్ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా కమిటీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న ప్రయివేట్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రయివేట్ టీచర్లపై వివిధ పాఠశాలల్లో జరుగుతున్నా దాడులను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలని ఆయన పేర్కొన్నారు. ఏ ప్రైవేట్ పాఠశాలైన అకారణంగా ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తొలగించరాదనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిల్లలమర్రి కళింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు బచ్చలకూరి జానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, యాదవ్, శెట్టి రాజశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. రమేష్, జిల్లా అధికార ప్రతినిధి ఎం.సోమరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి కంచి వెంకన్న, కట్టంకూరి లక్ష్మణ్, జిల్లా కోశాధికారి బొడ్డు బాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గాజుల లక్ష్మణ్,రాపర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాము మెలికల వలె కాలువ నిర్మాణం

- నిబంధనలు మరిచిన అధికారులు
- ఇష్టమొచ్చినట్టుగా డ్రెయినేజీ నిర్మాణం



నవతెలంగాణ-కోదాడటౌన్

నిబంధనలకు విరుద్ధంగా ఇష్టమొచ్చినట్లుగా డ్రెయినేజీ నిర్మాణం జరుపుతున్నారని అడిగే వారు ఎవరూ లేరు, పట్టించుకోని నాధుడే లేరు అంటూ అనంతగిరి మండలం ఖానాపురం ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల ఎంజిఎన్ఆర్జిఎస్ ద్వారా మంజూరైన రూ.5 లక్షల నిధులతో ఖానాపురం గ్రామంలో ఒకటవ వార్డులో డ్రెయినేజీ నిర్మాణం జరుపుతున్నారు. అభివృద్ధి మాట దేవుడెరుగు కాలువ నిర్మాణం కొలతల ప్రకారం నిర్మించాల్సి ఉండగా, పాము మెలికల వలె వంకర వంకరగా ఉందని, రహదారికి అడ్డుగా ప్రహరీ గోడలు ఉండడంతో ఈ విధంగా అధికారులు నాయకులు ఇష్టం వచ్చినట్లుగా కాలువ నిర్మాణం జరుపుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలా వంకరగా నిర్మిస్తే నీళ్ల ఎలా ముందుకు ప్రవహిస్తాయని, వర్షాలు పడే సమయంలో ఇలా కాలువ నిర్మాణం ఉంటే ఎలా అంటూ ప్రశ్నిస్తున్నారు గ్రామస్తులు. కొంతమంది యువకులు పాము మెలికల వలె కాలువ అంటూ సోషల్ మీడియా వేదికగా వీడియో పోస్టులు పెట్టి ప్రశ్నిస్తున్నారు. మరి అధికారులకు తెలిసి చేస్తున్నారా తెలియక చేస్తున్నారా అసలు పట్టించుకోవడం లేదనే ప్రశ్నలు ఉత్పనమవుతున్నాయి. డ్రైనేజీ, అనంతగిరి మండలంలో సిమెంట్ రోడ్డు నిర్మాణాలు జరుగుతున్న సమయంలో పర్యవేక్షణ ఎక్కడా లేదంటూ మండల ప్రజలు తీవ్రంగా ఆరోపణలు చేస్తున్నారు.



అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్

నవతెలంగాణ-మఠంపల్లి

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు సాగిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో అమరవీరుడు కోలాహలం పున్నంరాజు 37వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల క్రితం ఈప్రాంతంలో అణగారిన వర్గాల,పేదల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మరువలేని నాయకుడు పున్నం రాజు అన్నారు. ఈప్రాంతంలో కార్మిక, కర్షక పోరాటాలు దళిత, గిరిజనుల హక్కులకై పోరాటాలు సాగించి, పార్టీ అభివృద్ధికి తోడ్పడిన నేత అన్నారు. నాడు హుజూర్నగర్ తాలూకాలో పార్టీ లో క్రియాశీలకంగా పనిచేసిన నాయకుడన్నారు. భీమిరెడ్డి నరసింహారెడ్డి, అరిబండి లక్ష్మీనారాయణలతో పనిచేశారన్నారు. వారి స్ఫూర్తితో నేడు పోరాటాలు సాగిస్తున్నామన్నారు. నేడు దేశంలో బిజెపి మతోన్మాదం,మనువాదం తీసుకురావాలని, సమైక్యస్ఫూర్తిని దెబ్బతీస్తున్న ఈతరుణంలో నికరంగా వాటికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తుంది సీపీఐ(ఎం) అన్నారు. ఈ సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్,మాజీ సర్పంచులు కోలాహలం విశాలాంధ్ర, కోలాహలం కృష్ణంరాజు, కోలాహలం పద్మ కోలాహలం లక్ష్మీ నరసింహ రాజు, యల్లావుల నాగయ్య యాదవ్, కొత్తూరు వెంకన్న, ప్రకాష్, కాశయ్య లచ్చయ్య, లక్ష్మణ్ రాజు, రామరాజు, పాతకోటి,రాము, కుక్కల శీను, హర్యానాయక్, ఎస్కే సైదా, నజీర్ పాల్గొన్నారు.

లయన్స్ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- లయన్స్ రీజియన్ మీట్ ఆఫ్ రిజియన్‌లో గోలి అమరేందర్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

సేవా కార్యక్రమాలను చేయడంతో పాటు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో లయన్స్ క్లబ్‌లు ముందుండాలని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జీఎస్టీ కొఆర్డినేటర్ గోలి అమరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక జీవివి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన లయన్స్ రీజియన్ మీట్ ఆఫ్ రీజియన్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏవరూ ఎలాంటి కార్యక్రమాలు చేసిన అవి మంచిగా ఉంటే మిగతా క్లబ్ లు ఆచరిస్తాయన్నారు. సేవ చేయడం మానవధర్మమని మనవంతుగా సమాజానికి ఉపయేగపడే సేవా కార్యక్రమాలు చేయడంలో ప్రతి సభ్యుడు ముందు వరుసలో ఉండాలన్నారు. ముఖ్యంగా పేదల ఆకలి తీర్చడం, విద్యార్థుల చదువులకు చేయూతనివ్వడం, మహిళలకు ఉపాధి కల్పించేలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నల్లగొండలో నిర్వహించిన మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం చెప్పుకోదగిందని అభినందించారు. అలాంటి కార్యక్రమాలను మిగతా క్లబ్ లు కూడా చేపట్టి విజయవంతంగా కొనసాగించాలన్నారు. లయన్స్ క్లబ్ అంటేనే సేవాక్లబ్ అని ప్రజలకు అవసరమైన సేవలను అందించి లయన్స్ క్లబ్ ను ముందు వరుసలో ఉంచేందుకు ప్రతి సభ్యుడు పాటుపడాలన్నారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడిపూరి వెంక టేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రముఖులు తీగల మోహన్ రావు, దోసపాటి గోపాల్, కోటేశ్వర రావు, యానాల మోహన్ రెడ్డి, నేతి రఘుపతి, కాపా మురళీక్రిష్ణ, మురళీధర్ రావు, ఎస్.బాలయ్య, గండూరి కృపాకర్, రాచకొండ శ్రీనివాస్, దేవిరెడ్డి రవిందర్ రెడ్డి,కొండపల్లి లక్ష్మారెడ్డి, వెంపటి శభరి, మీలా వంశీ, బండారు రాజా, పటేల్ నర్సింహ్మారెడ్డి, పెండెం చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, నూకల వెంకటరెడ్డి, చకిలం కవిత, యల్లారెడ్డిలతో పాటు ఆయా క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల మహాధర్నా విజయవంతం కోరుతూ కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలంలోని పటేల్‌గూడెం గ్రామంలో ఆదివారం బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఈనెల 10న ఇందిరాపార్కు వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు ఆధ్వర్యంలో సభ్యులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కమిటీ అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, మండల కమిటీ సభ్యులు పొన్నం లక్ష్మయ్య,కేవీపీఎస్ మండల కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యురాలు గ్యార విజయ, కోయ రమ్య, ఎలిజబెత్, గ్యార హేమ, పొన్నాల హైమ, కోనాపురం హేమలత,గ్యార భిక్షపతి ,గార బాబు, కేతావత్తు లక్ష్మానాయక్, గ్యార నరసయ్య పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం వంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదివారం, 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని, అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువు లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండీ మిస్కిన్, శశికుమార్, శ్రీనివాస్, శకుంతల, రమాదేవి, పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గొలుసు కట్టు చెరువులు నింపాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలంలోని కుర్రారం, రాజపేట జాల, పాముకుంట, సింగారం, సోమవారం, వెంకటాపురం, పారుపల్లి, నేమిల, బొందుగుల తదితర గ్రామాలలోని గొలుసు కట్టు చెరువులన్నింటిని నింపాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో జేఏసీ కన్వీనర్ ఎర్రగోకల జశ్వంత్, సటు తిరుమలేష్, కాకర్లఉపేందర్, బెడిదే వీరేశం, సందెల భాస్కర్ గౌడ్ బొంగోని ఉప్పలయ్య, జన్నే సిద్దులు, అంకతి వెంకటేష్, రేగు ఎల్లయ్య అమాలి సంఘం అధ్యక్షుడు రేగు శ్రీశైలం ,కుమ్మరి లక్ష్మణ్, బండి సిద్ధులు, బుగ్గ నరసింహులు, కర్రె కిష్టయ్య, బాలరాజు, గౌడ బాలరాజుదయ్యాల రవి, గొల్లన రవి, లింగాల సీతయ్య కొమురయ్య, బాలయ్య, నర్సింహులు ఉన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఆదివారం కేసీఆర్ ఫంక్షన్ హాల్లో గంగరాజు రామకృష్ణ కుమారుడికి దోవతి, కూతుర్లకు శారీ ఫంక్షన్ నిర్వహించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులను అక్షింతలతో ఆశీర్వదించారు.శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం వెంకటపాపిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్‌చైర్మెన్ గ్యాదపాక నాగరాజు ,మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య, గాజుల చంద్రయ్య, ఐల కృష్ణ, గ్యాదపాకమధు, ప్రశాంత్, గోపి,వినయ్ పాల్గొన్నారు.

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 327 జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఐఎన్‌టీసీ అనుబంధం-327 యూనియన్ సర్వసభ సమావేశం, భువనగిరి జిల్లా కేంద్రం, స్థానిక దీప్తి కన్వెన్షన్‌లో నిర్వహించారు. జిల్లా మరియు, డివిజన్ కమిటీ నీ ఎన్నుకున్నారు. ఈ సమావేశాన్ని



ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్, ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల సమస్యలు, ప్రభుత్వం యాజమాన్యం చొరవ వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. ఏపీఎస్ఇబి రూల్స్ తో పాటు గ్రేడ్ల వారీగా వెంటనే పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. 2011 జూనియర్ లైన్మెన్‌లా ఏరియర్స్‌పై చర్చించి, తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డిస్కౌంట్ కంపెనీ అధ్యక్షులు.. సురేష్ కుమార్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్, తులసీదాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారు శ్రీను, ఎన్నికైన కార్యవర్గం జిల్లా అధ్యక్షులుగా సుంకు సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి, కుసంగి శ్రీనివాసులు, కోశాధికారి ఇంజ మహేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్, బింగి నాగేష్ ఎర్ర బాలరాజు, డివిజన్ కార్యవర్గం అధ్యక్షులుగా గ్యార నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి రాపోలు రామచంద్రారెడ్డి, కోశాధికారి సాగిని రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోల మహేష్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్, కలకొండ నరసింహులు, వైస్ ప్రెసిడెంట్ ఎస్ మహేష్, రాములు, రవీందర్ రెడ్డి, హరి సింగ్, పాండు, మోత్కూరి ఐలయ్య, సెక్షన్ లీడర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

పుట్టపాక పద్మశాలీ సంఘం సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

చేనేత రంగంలో నెలకొన్న పరిశ్రమలను పరిష్కరించాలని పుట్టపాక పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం తీర్మానించింది.ఆదివారం మండలంలోని పుట్టపాక గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు అధ్యక్షతన హ్యాండ్లూమ్ క్లస్టర్ వద్ద నిర్వహించారు.సర్వసభ్య సమావేశంలో ఏకాభిప్రాయంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తిరందాసు దశరథ, అధ్యక్షులుగా గజం హనుమంతు, ఉపాధ్యక్షులుగా గజం వెంకటేశ్వర్లు, పానుగంటి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి గా గూడెల్లి బాలరాజు, సహాయ కార్యదర్శులుగా చెరుపెల్లి అఖిల, రావిరాల మల్లేష్, కోశాధికారి గా ఐటిపాముల శంకర్, కార్యవర్గ సభ్యులుగా గజం నరసింహ, వంగర శ్రీనివాసరావు, కోడి శివరాములు, చిలుకూరి రమేష్,సామల యాదయ్య, వాసం మహేష్,కొలను శంకర్,గంజి శంకరయ్య,తడక వెంకటేశ్వర్లు,గజం రమేష్, గుండు చంద్రకళ, గౌరవ సలహాదారులుగా సామల భాస్కర్, వర్కాల చంద్రశేఖర్,రచ్చ బుచ్చయ్య,గజం శ్రవణ్ కుమార్,పానుగంటి నర్సింహారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహి ంచారు. 1998- 99 నేలపట్ల జిల్లాపరిషత్ పూర్వ విద్యార్థులు ఒకరికొకరు కలుసుకొని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.పాతరోజులను నెమరేసుకుంటూ పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణమూర్తి, కృపాకర్, రాంరెడ్డి, భారతి చంద్రశేఖర్‌రెడ్డి,రామరాజు ,అంజయ్య, పూర్వ విద్యార్థులు గుర్రం ప్రమోద్‌కుమార్, సురేందర్‌రెడ్డి, యాదగిరి, నగేష్,బాలశేఖర్, కవిత, జ్యోతి, అశోక్, శ్రీనివాస్, అంజయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ

మండలకేంద్రానికి చెందిన దబ్బడి స్వామి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొండూరి భాస్కర్ మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసుల వెంకన్న, కొండూరు సాయి, కూరరవి, గంగాపురం నారాయణ , కూర శ్రీనివాస్, కుసంగి శ్రీనివాస్, కూర వెంకటేష్, గంగరాజు సాయిలు, బోనగిరి యాదగిరి,రామ్‌రెడ్డి, రాగాల శేఖర్, నానచర్ల రమేష్ ,పబ్బు లింగస్వామి ,పెద్దగోని లింగం ,లగ్గోని రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బీబీనగర్

కేంద్ర ప్రభుత్వం దళితులకు తగిన బడ్జెట్ కేటాయించాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి మంద కిరణ్‌కుమార్ ప్రభుత్వాన్ని ఆదివారం డిమాండ్ చేశారు. నేడు హైదరాబాదులో జరిగే దళిత మహాధర్నాను జయప్రదం చేయాలని దళితుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళిక ప్రకారంగా డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఉన్నవారికి రూ.6లక్షలతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని అర్హులైన ఎస్సీ, ఎస్టీ నిరుపేదలకు నిరుద్యోగభృతి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బండారి శ్రీరాములు, బండారి భాను, రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.

యువత కొత్త ఆలోచనలు చేయాలి

- ఆర్‌కె హాస్పిటల్ అధినేత చావ రాజ్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో యువత కాలంతో పాటు ఆలోచనలు మారాలని..కొత్త అద్భుతాలు సృష్టించాలని శ్రీఆర్‌కె హాస్పిటల్ అధినేత చావా రాజ్‌కుమార్ అన్నారు.భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ ఆర్‌కె హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్‌కుమార్ శనివారం రాత్రి యాదగిరిగుట్ట మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలో యంగ్ ఇండియా లీడర్‌షిప్ నిర్వహించగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ఎన్జీవో ఆర్గనైజేషన్ ఐదవ సమావేశం దాతర్‌పల్లిలో నిర్వహించడం జరిగిందని, లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో యువత కాలంతో పాటు ఆలోచనలు మారాలన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి మీ ఆలోచన పంచుకునే ఇది ఒక వేదిక అని అన్నారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ డ్రగ్స్ ను అరికడదాం ఆరోగ్యంగా జీవిద్దామని పేర్కొన్నారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విద్యుత్ శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ బత్తిని కృష్ణ మాట్లాడుతూ యువతలో తపన స్వశక్తి బలంగా ఉంటే విజయం సాధించవచ్చన్నారు. ఈ



కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ అంబోజు మల్లేశం, జాయింట్‌సెక్రెటరీ యేంపాల కొండల్‌రెడ్డి, ట్రెజరీ వెంకట్‌రాజుగౌడ్, జాయింట్ డైరెక్టర్ గాజుల వెంకటేష్‌గౌడ్, శ్రవణ్‌రెడ్డి,సంపత్‌కుమార్‌గౌడ్, శ్రవణ్‌కుమార్, గ్రామ యువతీ యువకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న..

పేదలకు పట్టాదారు పాస్‌బుక్కులు ఇవ్వాలి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి భూమిలేని పేదలకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆదివారం భువనగిరి మండల పరిధిలోని పెంచికల్ పహాడ్, కృష్ణాపురం గ్రామాలలో ఇంటింటికి వెళ్లి వ్యవసాయ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అంజయ్య పాల్గొని మాట్లాడు భువనగిరి మండలంలో భూ పంపిణీ నిషేధం ఉండడంవల్ల 20 ఏండ్ల నుంచి పేదలకు సెంటు భూమి కూడా ప్రభుత్వ భూమి ఇవ్వడం లేదని విమర్శించారు.అనేక గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని అవి మొత్తం కూడా అన్యాక్రాంతమవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వభూములు పేదలకు పంపిణీ చేస్తే తమ కుటుంబాలను పోషించుకోవడానికి ఉపయోగపడుతుందని, భూమి ఉంటే ఆత్మ గౌరవంతో జీవిస్తారని తెలియజేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో అనేక గ్రామాల్లో సంవత్సరాలకు కొద్దిగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నారని ఆ భూములకు పట్టా సర్టిఫికెట్స్ ఇవ్వమంటే ప్రభుత్వం భూ పంపిణీ నిషేధం పేరుతో పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య గ్రామ నాయకులు, వ్యవసాయ కూలీలు గొలుసుల యాదగిరి, గొలుసుల ఎల్లయ్య, చింతల సతీష్, గొలుసుల మల్లమ్మ, ఎల్లమ్మ, దుర్గమ్మ, సుబ్బురు మౌనిక, బోనగిరి అండాలు, నల్లమాసు మంగమ్మ, వడ్ల రమాదేవి పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమపథకాల గురించి ప్రజలకు వివరించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని ఎన్నికల ఇన్‌చార్జి ఎండి హన్నుబాయ్ కోరారు. ఆదివారం చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో జరిగిన కాంగ్రెస్ గ్రామ శాఖ సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు అధ్యక్షత నిర్వహించారు.ఈ సమావేశానికి ఎన్నికల ఇన్‌చార్జీలుగా ఎండి హన్ను బాయ్, సిలివేరు నరసింహ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఎన్నికల సమన్వయకర్త పబ్బురాజు గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జిలు మాట్లాడుతూ.. మునుగోడు అభివృద్ధి ప్రదాత,స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు నడుచుకుంటూ,మనమందరము సమిష్టిగా పని చేయాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త,పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని,పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసే విధంగా మలచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ



చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మల్కాజిగిరి బాబు, ఆందోల్ మైసమ్మ దేవాలయం కమిటీ చైర్మెన్ చిలుకూరి మల్లారెడ్డి, ఈడుదుల హరిప్రసాద్, రామస్వామి లచ్చిరెడ్డి, అంజాత్ ఖాన్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు, గ్రామ శాఖ కార్యవర్గం, మాజీ వార్డ్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌కు ఘనస్వాగతం



నవతెలంగాణ-చౌటుప్పల్

హైదరాబాద్ నుండి నల్లగొండకు ఆదివారం వెళ్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ చౌటుప్పల్‌లో కొద్దిసేపు ఆగారు.ఆయనకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మున్సిపల్, మండల అధ్యక్షులు కడారి కల్పన, కైరంకొండ అశోక్, మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఆలె చిరంజీవి, బత్తుల జంగయ్యగౌడ్, ముత్యాల భూపాల్‌రెడ్డి, కడారి అయిలయ్య పాల్గొన్నారు.

భువనగిరిలో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని సమ్మస్యాత్మ ప్రాతాలైన హన్మాన్‌వాడ, సంజీవ్‌నగర్, పహాడీనగర్లలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్టు సీఐ సురేశ్ కుమార్ తెలిపారు. ప్రజలకు పోలీసుల సేవలు మరింత చేరువకావాలన్న ఆలోచనతో పోలీసు ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించా మన్నారు.పోలీసులు ప్రజలకు అందించే సేవలను వివరించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అక్రమ మద్యం పట్టివేత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం గ్రామానికి చెందిన పిట్టల నరసింహ తండ్రి వెంకన్న ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మద్యం క్వార్టర్ సీసాలను వచ్చిపోయే వారికి అధిక మొత్తంలో అమ్ముతూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నట్టుగా ఆదివారం పోలీసులకు తెలియడంతో అతనిని పట్టుబడి చేసి అతని వద్ద నుండి అందాజుగా రూ.5వేల విలుగ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.సీఐ మన్మథకుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శ్రీ గాయత్రి విద్యా సంస్థల చైర్మెన్ మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డిలు తెలిపారు. ఆదివారం పట్టణకేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్‌లో విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుభాశ్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీగాయత్రి విద్యాసంస్థలు పదేండ్లుగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తుందన్నారు. కళాశాలలో చదివిన విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లుగా వివిధ రకాల సేవలు సమాజంలో అందిస్తున్నారని తెలిపారు. వచ్చే సంవత్సరం డిజిటల్ విద్యను అందిస్తామని తెలిపారు.విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు మారగోని దయాకర్‌గౌడ్, బత్తుల శేఖర్, సుర్కంటి రంగారెడ్డి పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి ఎమ్మెల్యే కుంభం జన్మదినం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని సహృదయ అనాథాశ్రమంలో భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నదానం నిర్వహించి దుప్పట్లను ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు ఎండీ సిరాజ్ మాట్లాడుతూ ప్రజలు కోసం నిరంతరం సేవ కార్యక్రమం లో ఉంటున్నా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.అన్నా అంటే నేనున్నా అని ప్రజలు మధ్య నిరంతరం అందుబాటులో ఉండే వ్యక్తి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భవాని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిలభారత కిసాన్ మండల కమిటీ సభ్యులు బండ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీపథకాలు అమలు జరగలేదని విమర్శించారు. సమగ్ర సర్వే చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.మండలవ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి, ఇండ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.ఆరు గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరసిస్తూ నేడు జరిగే ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ చౌటుప్పల్ మండలాధ్యక్షులు బోదాసు నరేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ విధానాలను నిరసిస్తూ సోమవారం ఇందిరాపార్కు దగ్గర నిరుద్యోగులు,రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కాకులను కొట్టి గద్దకు 2025-2026 బడ్జెట్ ఉందని,ఈ బడ్జెట్ తో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు.

వైభవంగా అనంత స్వర్ణగిరి శ్రీ మహాలక్ష్మి దేవి ప్రథమ వార్షికోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని కక్కిరేణి-చిన్న తుమ్మలగూడెం, మాంద్ర గ్రామాల పరిధి సరిహద్దులో ఉన్న అనంత స్వర్ణగిరి శ్రీ మహాలక్ష్మిదేవి ప్రథమ వార్షికోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి శ్రీమన్నారాయణ కళ్యాణ మహెూత్సవ కార్యక్ర మంలో భాగంగా సుదర్శన హోమం, పూర్ణా హుతి బలిహరణ, మంగళ శాసనములుతో పాటు విష్ణు సహస్రనామాలు, స్తోత్ర పారాయణం, ఉత్సవ ప్రధానహోమం, పూర్ణాహుతి విన్నపాలు, మంగళ శాసనములు కార్యక్రమాలు సన్నాయి, హనుమాన్ భజన భక్త బృందంచే సంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. మూడు గ్రామాలతో పాటు పరిసర గ్రామాల చెందిన అత్యధిక మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, బండా సాగర్‌రెడ్డి, జేర్రిపోతుల వెంకన్న దాసరిరాజు, కమ్మల మల్లేష్, యాట వెంకన్న, వర్రే నరసింహ, వేముల సైదులు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



పేద విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటా

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని కంకణాల కూడా గ్రామానికి చెందిన పేద విద్యార్థి భరత్ పాఠశాలకు వెళ్లడానికి సైకిల్,రూ.10 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవితవిద్యాసాగర్ అందజేశారు.ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థి భరత్‌చంద్ర కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని విద్యాసాగర్ అన్నారు. భవిష్యత్తులో విద్యార్థి భరత్‌చంద్ర కుటుం బానికి అండగా నిల బడతానని తెలిపారు.ఈ కార్యక్ర మంలో పీఏసీఎస్ మాజీ చైర్మెన్ గడ్డం మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కడ్తాల కిషన్, మాజీ ఉపసర్పంచ్ పాలెం వీరేష్‌గౌడ్, మురుదొడ్డి శ్రీనివాస్, సిరిపంగి శంకర్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | ఫిబ్రవరి 10, 2025 | www.navatelangana.com

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని లోకల్ రైస్ మిల్లు హమాలీల మరియు యాజమాన్యం సమావేశం స్థానిక ముత్తినేని వెంకటేశ్వరరావు రైస్ మిల్లులో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ 2024తో ముగిసిందని కొత్త ఒప్పందం చేసుకోవలసి ఉండగా నేటికీ కుదరలేదు అన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా హమాలీల కూలీల కూలి రేట్లు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో లోకల్ రైస్ మిల్లర్స్ ముత్తనేని వెంకటేశ్వరరావు, పొనుగుపాటి వాసుదేవరావు, చిన్నం సురేష్, బాణాల శ్రీనివాసరెడ్డి, సీతారామయ్య, విశ్వనాథం శ్రీనివాస్, పారేపల్లి సత్యనారాయణ, మాధవరావు, కాసర్ల రంగయ్య, మేస్త్రీలు ధనమూర్తి నక్క వెంకటేశ్వర్లు, వీరస్వామి, దాసరి వెంకటనారాయణ, కే శ్రీనివాసులు పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా సుమతి

నవతెలంగాణ-మద్దిరాల



తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా పచ్చిపాల సుమతి నియామకం జరిగింది. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వేముల కొండ పద్మ జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగాడ అనురాధ గార్ల సమక్షంలో ఆదివారం నియామక పత్రం వారు అందజేశారు. పచ్చిపాల సుమతి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వాలు చేసినందుకు గాను పార్టీ గుర్తించి మరొకసారి తనకు బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజేస్తూ రానున్న స్థానికసంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా కృషి చేస్తానని అన్నారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటును కోరుతూ ప్రజల ఎదురుచూపులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటును కోరుతూ ప్రజలు, ప్రజాసంఘాలు, వివిధ పక్షాల నాయకులు ఎదురుచూస్తున్నారు. గత తొమ్మిదేండ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్ లేనివి సైతం అనేక రెవెన్యూ డివిజన్ కేంద్రాలు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నామని హామీ ఇచ్చి మొండి చేయి చూపింది.ప్రభుత్వ విప్‌గా,ఆలేరు ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి,రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్టు అనేకసార్లు ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదు. 2023 శాసనసభ ఎన్నికలలో, కాంగ్రెస్ పార్టీ నుండి ఆలేరు శాసనసభ్యుడిగా పోటీ చేసిన ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య తనను ఎన్నికల్లో గెలిపిస్తే, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తానని ఆలేరు ఎన్నికల సభలో, పలు సమావేశంలో చెప్పారు.రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కొరకు ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ పలు దశలుగా పోరాటాన్ని ఉధృతం చేసింది. రెవెన్యూ డివిజన్ తో ఆలేరు పట్టణంతోపాటు, ఆలేరు మండలం, రాజపేట, గుండాల, తదితర ప్రాంతాలలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజల విశ్వాసం.ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో గత అసెంబ్లీ ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న అన్ని పార్టీల అభ్యర్థులు తమ స్పష్టమైన వైఖరిని ప్రజల ముందు ప్రకటించాలని ,ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలలోని నియోజకవర్గాలను పరిశీలిస్తే, పేరుకు ఆలేరు నియోజకవర్గ కేంద్రం, పురపాలక సంఘం అయినప్పటికీ అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉంది.ఆలేరు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడిపోయిందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆలేరు అభివృద్ధి చెందాలంటే ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తే తప్ప మరొక మార్గం లేదని, రెవెన్యూ డివిజన్ సాధన కోసం అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేసి ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు.ఆలేరు అన్ని రంగాలలో అభివృది జరగాలంటే ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు,ఆలేరు రైల్వేగేట్ అండర్ పాస్ నిర్మాణం పూర్తి చేయడం,ఆలేరులో వంద పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దడం,ఆలేరు పెద్ద వాగుపై నూతన బ్రిడ్జి నిర్మాణం, రాజపేటలో జూనియర్ కళాశాల ఏర్పాటు, ప్రతి మండలంలో నిరుద్యోగ యువతకు పరిశ్రమల ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రూ.25 లక్షల అపహరణ

- ఒకే స్పాట్.. మూడోసారి సినిఫక్కీలో చోరీ
- పోలీసులు కేసు నమోదు.. దర్యాప్తు ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జాతీయ రహదారి 65 సినీఫక్కిలో చోరీ. బస్సులో నుంచి రూ.25 లక్షలు అపహరించిన సంఘటన ఆదివారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి పట్టణ శివారులోని పూజిత హోటల్ దగ్గర చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...తేది 08. రోజు రాత్రి 11 గంటల సమయంలో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి రూ.25 లక్షల నగదును తన బ్యాగులో ఉచ్చుకొని చెన్నైలోని అన్నానగర్‌లో ప్రైవేట్ బస్సులో ఎక్కి హైదరాబాద్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండల పరిధిలోని జాతీయ రహదారి 65 రోడ్డు పక్కన గల, పూజిత హోటల్ దగ్గర ఆదివారం ఉదయం 09:30 కి బస్సు ఆపగా, వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన యొక్క డబ్బులు ఉన్న బ్యాగును తన యొక్క సీట్‌లో ఉంచి టాయిలెట్స్‌కు కిందికి దిగి, తిరిగొచ్చి చూసుకునేసరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు అతని యొక్క బ్యాగు నుండి రూ.25 లక్షలను అపహరించారని ఫిర్యాదు చేయగా నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అదే విధంగా సీసీ కెమెరాలు . పర్యవేక్షిస్తున్నారు.



ఒకే స్పాట్.. మూడో సారి సినీ ఫక్కీలో చోరీ ...

జాతీయ రహదారిపై పక్కనే ఉన్న పూజిత హోటల్‌లో ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులు తరచుగా ఉదయం అల్పాహారము మధ్యాహ్న భోజనము రాత్రి భోజనం కోసం వాహనాలను నిలుపుతారు. ఇది సర్వసాధారణమైనప్పటికీ ఇదే హోటల్ సమీపాన 2019 సంవత్సరంలో 2021, సంవత్సరంలో ప్రయివేట్ ట్రావెల్ బస్సులో నగదుతో ప్రయాణం చేయడము. నగదును బస్సులో పెట్టేసి కిందికి దిగడం, ఆ బస్సు కొరకు పక్కనే ఒక కారు ఉండడం అందులో నుంచి ఇద్దరు వ్యక్తులు నేరుగా బస్సులోకి ఎక్కడము పైసలు ఉన్న బ్యాగును తీసుకొని వెళ్లడం యథావిధిగా మూడవసారి సినీ ఫక్కీలో చోరీ చోటుచేసుకుంది. ఈ చోరీ వెనకాల, ఉన్న మర్మం ఏంటి? ప్రస్తుతం ఉన్న తరుణంలో నగదును తీసుకొని వెళ్లకుండా నేరుగా బ్యాంకు ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులో డబ్బుల బ్యాగుతో ఎక్కడం..బ్యాగును బస్సులో పెట్టి కిందికి దిగడం... ఎత్తుకెళ్లడం అంతా డ్రామాగా ఉందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.దీనిపై ప్రతిసారి పోలీసులు సీసీ కెమెరాలు పరివేక్షించడం, కేసు కోసం హడావిడి చేయడం పరిపాటిగా మారిపోయింది.

పోలీసులు కేసు నమోదు.. దర్యాప్తు ప్రారంభం.

జాతీయ రహదారిపై వాహనాలు నిలిపి మలమూత్ర విసర్జనకు, అల్పాహారానికి, ప్రయివేట్ బస్సులు ఆపడం సర్వసాధారణం అయినప్పటికీ ఒకే కేసును ఒకే తరహాలో గత రెండు పర్యాయాలు జరగడం అదే తరహాలో తాజాగా ఆదివారం కూడా చోటు చేసుకోవడంపై పోలీసులు హెూటల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించడం ఆ వ్యక్తిని ఎవరు నగదును ఎక్కడి నుంచి ఎక్కడికి తీసుకెళ్తున్నాడు.బస్సులోనే పెట్టి ఎందుకు కిందికి దిగాడు. దీని వెనుక ఉన్న మర్మం ఏంటి అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

సమగ్ర పరిశోధనలే సమాజానికి మార్గదర్శకాలు

- సెస్ డైరెక్టర్ ఆచార్య రేవతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ 9వ సమావేశాలలో ఆదివారం పర్యావరణ మార్పుపై పరిశోధకులు తమ పరిశోధన పత్రాలను సమర్పించి చర్చించారు. అనంతరం ముగింపు సమావేశంలో సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య ఈ రేవతి మాట్లాడుతూ ఆర్థిక వృద్ధి సామాజిక చలనశీలతకు ప్రధాన మార్గం విద్య అయినందున నాణ్యమైన విద్య కై పరిశోధనలు విస్తృతంగా జరగాలన్నారు.కొన్ని దశాబ్దాలుగా కొంత మార్పులు జరుగుతున్నప్పటికీ నాణ్యత మార్పుకు అనుకూలమైన నైపుణ్యాల లేమి స్పష్టంగా కనబడుతుందని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో సామాజిక దొంతరలు, అసమానతల కారణంగా ఎదురైన అనుభవాలు, ఉన్నత విద్య, ఉపాధి రంగాలలో వారి పరిపూర్ణ ఎదుగుదలకు అడ్డంకులుగా పరిణమిస్తాయన్నారు. పేద మధ్యతరగతి గ్రామీణ జీవితాలలో విద్యా వ్యయం నానాటికి పెరుగుతున్న దృష్ట్యా ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.సమాజ గమనాన్ని నిశితంగా పరిశీలిస్తూ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసినప్పుడే నిష్ణాతులను సమాజానికి అందించగలమన్నారు. అనంతరం ఉత్తమ పరిశోధకులకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ పాలక మండలి భేటీలో కొత్తగా మహేంద్ర విశ్వవిద్యాలయం ఆచార్యులు రాజు, సెస్ ఆచార్యులు డా సురేష్‌రెడ్డికి స్థానం కల్పించారు. తదుపరి పదవ సమావేశాలు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్, డెవలప్మెంట్ ఎకనామిక్స్, అగ్రికల్చర్ మార్కెటింగ్, టెక్నాలజీ ఇన్నోవేషన్ అంశాలపై నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ఆచార్య కట్ట ముత్యంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగ అధిపతి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, సెక్రెటరీ ఆచార్య వెంకటేశ్వరరావు, డాక్టర్ కేవీ.శశిధర్, డాక్టర్ జి.పండరయ్య డాక్టర్ సైదులు, వివిధ విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాండురంగారావు మిత్రమండలి కృషి అభినందనీయం

- మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు
- ముత్తవరపు లక్ష్మమ్మ సుబ్బారావుల జ్ఞాపకార్థం వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడటౌన్



ముత్తవరపు లక్ష్మమ్మ, సుబ్బారావుల జ్ఞాపకార్థం ముత్తవరపు పాండురంగారావు మిత్రమండలి ఆధ్వర్యంలో కాపుగల్లు గ్రామ ప్రజలకి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. ఆదివారం కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన శ్యామ్ హాస్పిటల్ వైద్య బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రమండలి ఆధ్వర్యంలో పాండురంగారావు రాజకీయాలకు అతీతంగా నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని రాజకీయాల కంటే తనకు ప్రజాసేవ అంటేనే ఇష్టమని గుర్తు చేశారు. గ్రామీణ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా పాండురంగారావు చూపుతున్న ఔదార్యం మరువ లేనిదని అన్నారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి పాల్గొని వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ముత్తవరపు పాండురంగారావు, లక్ష్మీ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, గుండె, కంటి, ఆర్థోపెడిక్, ఈఎన్టి, ఇసిజీతో సహా పలురకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, రామారావు, ఇఎన్టి ప్రసాద్, డాక్టర్ శ్యామ్, నవీన్, శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, పెదనాటి వెంకటేశ్వరరావు, మేకల వెంకట్రావు,బొల్లు రాంబాబు, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్తవరపు రామారావు, మల్లంపల్లి వెంకటేశ్వరరావు, బాలబోయిన వీరయ్య, వల్లూరి రవి, లక్ష్మయ్య, మిగడ లింగయ్య, వెంకటేశ్వర్లు, అనబత్తుల సుబ్బారావు, నంబూరు ప్రవీణ్, అప్పారావు, బాడిషా నరసింహారావు, కొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల దృష్ట్యా ముమ్మర తనిఖీ

నవతెలంగాణ-భువనగిరి

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భువనగిరిలో పోలీసులు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు.అంబేడ్కర్, జగదేవ్‌పూర్, హైదరాబాద్ చౌరస్తాలలో నిర్వహించారు. ఆర్‌సీలు, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, సక్రమంగా లేని నెంబర్ ప్లేట్లు, ఇతర ఉల్లంఘనలపై ప్రధానంగా దృష్టి సారించారు. అదనంగా, అనుమానితులపై దృష్టి సాధించారు. స్పెషల్ డ్రైవ్‌లో సరైన నెంబర్ ప్లేట్ సరైన ధ్రువపత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న ఒక కారు, మూడు ఆటోలు, 32 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు.ఈ తనిఖీలలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భువనగిరి ఏసీపీ కే.రాహుల్‌రెడ్డి, ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీలో పట్టణ ఇన్‌స్పెక్టర్ కందుకురి సురేష్‌కుమార్, ఎస్ఐలు3, ఏఆర్-20, బీసీ-3, పెట్రోల్‌కార్-2 సిబ్బంది, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ-ఏఎస్ఐ, ఎజీవో వైబీజెడ్ అధికారులతో కలిసి స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు.పాత నేరస్తులతో సమావేశం ఎన్నికలలో బెదిరింపులకు ఇతర చర్యలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.పాత నేరస్తులతో రెండు రోజుల కింద ఎస్ఓటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పలుచర్యలు పోలీసులు పెద్దఎత్తున చేపట్టారు. ముందస్తుగా అందులో కొందర్ని బైండోవర్ చేశారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కోదాడటౌన్



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదువుకున్న 2004-05 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. చాలా ఏండ్ల తర్వాత పాఠశాల పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు ఆనాటి తీపి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు అంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు మహమ్మద్ ఏక్బాల్, బొడ్డు వీరయ్య, చందా శ్రీనివాసరావు, సట్టు నాగేశ్వరరావు, వరప్రసాదరావు, కరుణాలతా, రామ్మూర్తి, ఉమా, రామారావు, రమేష్, స్నేహలత, బాబురావు, సైదాబీ పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో, యాదాద్రి భువనగిరి జిల్లాలోనూ ..

బీసీలపై చిన్నచూపు

- జెడ్పీ చైర్మెన్ పదవి విషయంలో బీసీలకు అన్యాయం

నవతెలంగాణ-రాజపేట



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు న్యాయం జరిగే కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జెడ్పీ చైర్మెన్ పదవి వచ్చే ఎన్నికల్లో బీసీలకే కేటాయించాలని అన్ని పార్టీల బీసీ నాయకులు ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఓసీలతో సమానంగా అంతకంటే ఎక్కువగా వివిధ పార్టీల బీసీ నాయకులు స్వచ్ఛందసంస్థల వారు ప్రజలకు ఎనలేని సేవలందిస్తూ జెడ్పీ చైర్మెన్ పదవి కోసం ఆశపడి ఎదురు చూసి అనేకమంది బీసీ నేతలు నిరాశకు గురయ్యారు. ఇంకా గురవుతూనే ఉన్నారు. బీసీలకు పట్టం కడతాం, వారి జనాభా ప్రాతిపదికన గుర్తిస్తాం, అవసరమైన పదవులను అందించి గౌరవిస్తామని చెబుతూ కేవలం మైకులకు పేపర్లకే పరిమితమైనట్లు ఉన్న ఆరోపణలను నిజం కాదని నిరూపిస్తూ బీసీలకు జెడ్పీ చైర్మెన్ పదవి దక్కే విధంగా రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరం ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న 17 మండలాల్లో ఎక్కువ మండలాలు 8 ఉన్న ఆలేరు నియోజకవర్గం నుండి జెడ్పీ చైర్మెన్‌ను ఎంపిక చేసుకుంటే పార్టీకి గౌరవంతో పాటు బీసీ ప్రజల్లో నాయకుల్లో నమ్మకం ఏర్పడుతుంది.అదే సమయంలో అనేకఏండ్లుగా ప్రజలకు పార్టీకి సేవలు అందిస్తున్న బీసీ నేతలకు సరైన గౌరవం దక్కినట్లు అవుతుంది. బీసీ నాయకులలో సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్ నిత్యం ప్రజల్లో ఉంటూ సేవలందిస్తూ సమస్యలు పరిష్కారం చేస్తూ ఆలేరు నియోజకవర్గంలోనే మొదటి వరుసలో ఉన్నారు. తనదైన శైలిలో నియోజకవర్గంలోని తన పనిచేస్తులతో పార్టీ కార్యకర్తలు నాయకులతో తన సోదరుడు బీర్ల ఐలయ్య నియోజకవర్గ రికార్డు స్థాయిలో 50వేల మెజార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారిలో మొదటి స్థానంలో బీర్ల శంకర్ నిలిచారు. యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పీ చైర్మెన్ రిజర్వేషన్ బీసీలకు కేటాయిస్తే బీర్ల శంకర్‌తో పాటు అధికార కాంగ్రెస్ లో, ఇతర పార్టీలలో బీసీ నాయకులు సేవ చేసే వ్యక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం కలుగుతుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు. అందులో ఆలేరు నియోజకవర్గానికి అవకాశం ఇస్తే అధిక మండలాలు ఉన్న నియోజకవర్గానికి ప్రాధాన్యత కలిగించినట్లు అవుతుందని సంపూర్ణ న్యాయం జరుగుతుందని ప్రేమ ఒక్కటే నియోజకవర్గ బీసీ ప్రజలు నాయకులు సంతోషం వ్యక్తం చేస్తారు. అధికార కాంగ్రెస్‌ను, సీఎం రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అని కూడా పార్టీలకతీతంగా అభినందిస్తారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలేరు నియోజకవర్గంలో 8 జెడ్పీటీసీలు, భువనగిరి నియోజకవర్గంలో నాలుగు తుంగతుర్తికి,2 రామన్నపేటకు చెందిన ఒక జెడ్పీటీసీ మునుగోడు నియోజకవర్గంలో ఒక జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. జెడ్పీ చైర్మెన్ పదవిని బీసీకి కేటాయిస్తూ ఈ క్రమంలో అధికఓట్లు.. అధిక సీట్లున్న ఆలేరు నియోజకవర్గానికి అవకాశం ఇచ్చి ఆలేరు బీసీ నాయకులకు గౌరవించాల్సిన అవసరం ఉంది. ఉన్నత పదవులన్ని భువనగిరి నియోజకవర్గానికి గతంలో రావడం జరిగింది.ఈసారి ఆలేరుకు అవకాశం వస్తే ప్రజలకు సేవ చేయడానికి తాను ముందున్నానని బీర్ల శంకర్ తెలిపారు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మెన్ పదవిని ఈసారి బీసీలకే కేటాయించాలని, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి బీసీలకు ప్రాధాన్యత తగ్గడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఉన్నత పదవులన్నీ భువనగిరి నియోజకవర్గానికి చేకూర్చడం జరిగింది.ఈసారైనా జిల్లా పరిషత్ చైర్మెన్ పదవి ఆలేరు నియోజకవర్గానికి కేటాయించాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. ఆలేరు నియోజకవర్గ మొత్తం 8 మండలాలు ఉన్నాయి అత్యధికంగా అక్కడి నుండే జిల్లా పరిషత్ చైర్మెన్‌కు ఓట్లు వేయాల్సి ఉంటుంది. జిల్లా పరిషత్ చైర్మెన్ పదవి కూడా ఆ నియోజకవర్గానికి ఇస్తేనే బాగుంటుందని ఆ మండలాల వారి వాదన.



అరుణాచల గిరి ప్రదక్షిణ కొరకు ప్రత్యేక బస్సు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం నుండి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న జనగాం డిపో నుండి తమిళనాడు రాష్ట్రంలో ఘనంగా నిర్వహించే అరుణాచలగిరి ప్రదర్శన దర్శనానికి, ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు, జనగామ డిపో మేనేజర్ స్వాతి ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దలకు రూ 4 వేలు, పిల్లలకు రూ.2,500 టికెట్ ధరలు నిర్వహించినట్లు చెప్పారు.ఈ నెల 10వ తేదీన బయల్దేరి13వ తేదీకి తిరిగి జనగామకు చేరు కుంటుందన్నారు. అరుణాచల ఆలయ సందర్శకులు ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఢిల్లీలో బీజేపీ గెలుపు పట్ల హర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు పట్ల మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, వ్యాపార సముదాయాల వద్ద మిఠాయిలు పంచుకున్నారు. శనివారం రాత్రి బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో పంపరి లక్ష్మీనారాయణ, నీరటి చంద్రమోహన్, పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, జిల్లా నాయకులు వడ్డమాను నరేందర్, సుక్కరాజు, బాంబే రవి,తోట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | ఫిబ్రవరి 10, 2025 | www.navatelangana.com

పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తిని నరేష్ కుమారుల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం మండలకేంద్రంలోని శ్రీ ఎమ్మెస్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం స్థానిక నాయకులతో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ సర్పంచ్ బత్తులశంకరయ్య, మాజీఎంపీటీసీ సాల్వేర్ అశోక్, జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్కె.చాంద్, నాయకులు బత్తులవెంకన్న, పులిపలుపుల వీరస్వామి, కోయగూరి వెంకటేష్, మారోజు అనంతాచారి, బత్తిని మహేష్, ఆవుల శ్రీధర్, బుర్ర శ్రీశైలం, గుజ్జుల సంజీవరెడ్డి, నల్ల సైదులు, ఎండి మోసబ్, చిత్రకంటి స్వామి, ఎండి అంజద్, నాగరాజు, అశోక్, ప్రదీప్, శ్రీను, సాయి, లింగస్వామి, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి భరోసా చెక్కు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్ షేక్ మదర్ ఇటీవల మృతిచెందగా.. ఆయన కుటుంబానికి ఆదివారం ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.1.60 లక్షల భరోసా చెక్కును జిల్లా అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేపూరి లక్ష్మణ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రామిశెట్టి కృష్ణ ఆధ్వర్యంలో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా ఇన్‌చార్జి గొట్టం రవి, కోదాడ అధ్యక్షుడు పిల్లుట్ల వెంకట్, కామ లక్ష్మణ్, మఠంపల్లి అధ్యక్షుడు శంకర్, నేరేడుచర్ల అధ్యక్షుడు శ్రీనివాస చారి, బట్టు స్వామి, కప్పల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనంపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తీరుపై తల్లిదండ్రుల నిరసన

- అందుబాటులో ఉండరని, దురుసుగా మాట్లాడతారని ఆరోపణలు
- తల్లిదండ్రులు ఏదైనా ప్రశ్నిస్తే పిల్లలను టార్గెట్ చేస్తారని ఆరోపణ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని జనంపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజు తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఆదివారం పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాల్గొన్న అత్యధికమంది విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ వ్యవహార శైలిపై తీవ్ర ఆగ్ర ఆవేశాలు వ్యక్తం చేశారు.ఇన్నేండ్లుగా పేరెంట్స్ మీటింగ్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. మీరు ఎందుకు ఫోన్లు ఎత్తరని, ఎత్తినా దురుసుగా ఎందుకు మాట్లాడతారని ప్రశ్నించారు. ఒక పేరెంట్ నేను రోజు కళాశాలలో అందుబాటులో ఉంటున్నానని, తాగి రావడంలేదని, నిజాయతీగా పనిచేస్తున్నానని పుస్తకాల మీద ప్రమాణం చేసి చేయాలని కోరారు. మరొక పేరెంట్ రెండు చేతులతో దోసిల్ల నిండా మట్టిని పట్టుకుని ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. చిట్యాల మండలానికి చెందిన ఒక పేరెంట్ పాఠశాలలో జరుగుతున్న అవకతవకలపై, ప్రిన్సిపాల్ తీరుపై ప్రశ్నిస్తున్న సమయంలో ఆ పేరెంట్ కూతురు ఏడుస్తూ వద్దని వారించింది. అప్పుడు ఆ తండ్రి మా కూతురు వద్దని వారిస్తుందని, తర్వాత టార్గెట్ చేసి అవమానిస్తారని (టార్గెట్ చేస్తారని) భయపడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇన్నేండ్లుగా ఈ పాఠశాలకు ప్రిన్సిపాల్‌గా ఈయన్ను కొనసాగించడం సరికాదని,ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఇక్కడి నుండి ఈ ప్రిన్సిపాల్‌ను మార్చివేయాలని కొంతమంది పేరెంట్లు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. మరికొందరు సస్పెండ్ చేయాలని నినాదించారు.



మరికొందరు పేరెంట్స్ పర్యవేక్షణ లేకపోవడం మూలంగా విద్యార్థులు సకాలంలో స్నానం చేయలేకపోతున్నారని మధ్య రాత్రులు చిన్న పిల్లలు స్నానాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.బాత్రూములు పాఠశాల తరగతి గదులకు దూరంగా ఉండటం వల్ల విద్యార్థినులు వాష్‌రూమ్‌కు వెళ్ళకుండా గంటల తరబడి అలాగే ఉండిపోతూ బాధపడుతున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తప్పనిసరి పరిస్థితులలో వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి వస్తే కోతులు వెంబడిస్తున్నాయని విద్యార్థినులు కన్నీరు పెడుతూ పేర్కొన్నారు. భోజనాలు చేస్తున్న సమయంలో కోతులు దాడులు చేస్తున్నాయని, భయభ్రాంతులకు గురవుతున్నామని విద్యార్థినులు తెలిపారు.

పాఠశాలలో వసతులు కల్పించాలని తల్లిదండ్రుల వినతి

జనంపల్లి గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థినుల తల్లిదండ్రులు ఆదివారం ప్రిన్సిపాల్ రాజుకు వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో పిల్లల సంఖ్యకు సరిపడా తరగతి గదులు, స్నానపు గదులు, మూత్రశాలలు, హాస్టల్ గదులు లేవని, కోతుల బెడద కూడా అధికంగానే ఉందని, మంచినీటి సౌకర్యం లేదని ఇవన్నీటిని పరిష్కరించాలని కోరారు. కళాశాలలో నెలకొన్న అరకొర వసతులపై చర్చించుటకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఆ సమావేశంలో చర్చించుకుని ఎవరైనా దాతల, తల్లిదండ్రుల సహాయంతో సమస్యలను పరిష్కరించుకొనుటకు అవకాశం ఉంటుందని సమాసం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు.

ప్రిన్సిపాల్ తీరుపై తల్లిదండ్రుల నిరసన..

జనంపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజు అందుబాటులో ఉండరని, తల్లిదండ్రులతో మర్యాదగా మాట్లాడరని, దురుసుగా వ్యవహరిస్తారని, అప్పుడప్పుడు మద్యం సేవించి ఉంటారని ఆరోపిస్తూ విద్యార్థినిల తల్లిదండ్రులు ఆదివారం గురుకుల పాఠశాల గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని, లేనిపక్షంలో పాఠశాల నుంచి ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు నర్రా భిక్షంరెడ్డి, కన్నెబోయిన నరేందర్‌యాదవ్, జామండ్ల యాదిరెడ్డి, దాసరి బాలరాజు, మహేందర్ రెడ్డి, మల్లయ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆరోపణల్లో వాస్తవం లేదు: ప్రిన్సిపాల్ రాజు

వారు చేసే ఆరోపణలన్నీ నిజం కాదని, నా పని పట్ల నేను చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నా.వారు అడిగిన సమయంలో విద్యార్థినులను ఇంటికి పంపడం లేదు.దీంతో నాపై కోపం పెట్టుకున్నారని, ఆరోపణలు చేస్తున్నారు. కళాశాలలో అసౌకర్యాలపై పైఅధికారులకు వివిధ సమయాలలో రాతపూర్వకంగా నివేదికలు సమర్పించా.

స్థానిక ఎన్నికలలో సత్తా చాటనున్న కాంగ్రెస్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటుతుందని చింతలగూడెం గ్రామ కాంగ్రెస్ ఇన్‌చార్జిలు రావుల స్వామి,గుండెబోయిన ఐలయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ సన్నాహక సమావేశం నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేసి, రాబోయే స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ, సర్పంచ్, జెడ్పీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకు ప్రతి కార్యకర్తా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చిర్రగోని శంకర్ యాదవ్, బొమ్మ కంటి నరేష్, కాంగ్రెస్‌లో చేరారు. వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి రావుల స్వామి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జువ్వి రఘుపతి, మాజీ సర్పంచ్ ఆవులరేణుక గణేష్, వార్డు సభ్యులు బొమ్మకంటి దీపికా కిషోర్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఎర్రంశ్రీనివాస్, నాయకులు జువ్వి నిర్మల, బొమ్మకంటి జానయ్య, కిరణ్ కుమార్, చిరగోని జంగయ్య, ధనరాజ్ శంకర్, జువ్వి యాదయ్య కరుణాకర్ అశోక్, సుర్కంటి బక్కయ్య,బొమ్మ కంటి సుందరయ్య ఎర్నా వెంకటేష్, జువ్వి దేవాతదితరులు పాల్గొన్నారు.

తండ్రి కొట్టడంతో కొడుకు మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



తండ్రి మందలించి కొట్టడంతో కొడుకు మృతి చెందారు.చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన కట్ట సైదులు కొంతకాలంగా చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బంగారుగడ్డలో సొంత ఇంట్లో నివాసం ఉంటున్నారు.కట్ట సైదులుకు ముగ్గురు కుమారులు.చిన్నకుమారుడు కట్ట భానుప్రకాష్ (14) ప్రయివేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు.శనివారం పాఠశాలలో ఫెయిర్‌వెల్ పార్టీ ఉండడంతో పాఠశాలకు వెళ్లి ఇంటికి ఆలస్యంగా వచ్చాడు.అప్పటికే మద్యం మత్తులో ఇంటికి చేరుకున్న తండ్రి సైదులు కొడుకు భాను ఇంటికి ఆలస్యంగా రావడంతో మందలించి అతని కొట్టాడు. భానును విపరీతంగా కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు.వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.విద్యార్థి భాను మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడానికి ఆదివారం తెల్లవారుజామున స్వస్థలం ఆరెగూడెం గ్రామానికి తీసుకువచ్చారు.ఈ విషయాన్ని సమాచారం అందుకున్న పోలీసులు అంత్యక్రియలు నిర్వహించకుండా, మృతదేహానికి పోస్టుమార్టం చేయాలని చెప్పడంతో అంత్యక్రియలు నిలిచిపోయాయి.పోలీసులు అంబులెన్స్ సహాయంతో పోస్టుమార్టం మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.ప్రభుత్వాస్పత్రి వద్ద చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్ జరిగిన సంఘటనపై ఆ కాలనీవాసులతో అడిగి తెలుసుకున్నారు. తండ్రి కొట్టడంతోనే విద్యార్థి మృతి చెందారని నిర్ధారించుకొని ఆ కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియలను స్వగ్రామం ఆరెగూడెం గ్రామంలో నిర్వహించారు.



ప్రజాస్వామ్యంలో మూలస్తంభాలు పత్రికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజాస్వామ్యంలో మూలస్తంభాలు పత్రికలని, ప్రజాసమస్యల పరిష్కారంలో నవతెలంగాణ పత్రిక ముందు వరుసలో ఉంటుందని మున్నూరు కాపు సంఘం ఆలేరు పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో నవతెలంగాణ దినపత్రిక ఆలేరు రిపోర్టర్, యేలుగల కుమారస్వామి సంఘం సభ్యులతో కలిసి 2025వ సంవత్సరం క్యాలెండర్‌నుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వార్తలను సేకరిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి, అధికారులకు అనుసంధానంగా నిలుస్తూ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలియజేశారు. నవతెలంగాణ యజమాన్యానికి, రిపోర్టర్లకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎలుగల అంజయ్య, పగడాల రాంబాబు, చిరిగే శ్రీనివాస్, ఎలుగల స్వామి, వెలుగల పాపయ్య, పత్తి రాములు, ఎలుగల చందర్, లక్కాకుల ఉప్పలయ్య, పాడాల శ్రీనివాసు, రవి, ఎలుగల వెంకటేష్, ఎలుగల రమేష్, బాలరాజు, సభ్యులు పాల్గొన్నారు.



ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మోతె

2000-01లో జెడ్పీహెచ్ఎస్ నామవరం ఎస్ఎస్సి బ్యాచి ఆదివారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో ఉన్న పీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనము జరుపుకున్నారు. ఈ సందర్భంగా అలనాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజాన్ని అవగాహన చేసుకున్నట్లయితే తమ తమ కుటుంబాన్ని సన్మార్గంలో నడిపించవచ్చని ఉద్బోధించారు. తల్లిదండ్రులు ఎంతో ఆశపెట్టుకొని చదివించారని వారి పోషణ భారాన్ని మోయాలి అన్నారు. మోసినట్లయితే చక్కని గుర్తింపు ఉంటుంది అన్నారు ప్రభుత్వ ఉద్యోగమే రాలేదని బాధపడుతుందన్నారు. ఆనాటి ఉపాధ్యాయులు యాదగిరిని గోవర్ధన్ రెడ్డిని ఎస్ నర్సిరెడ్డి ప్రసన్నకుమార్ ని సత్యనారాయణ ఎంఎల్ఎన్ చారిని ఖజాను పూలమాలలతో మెమోటోలతో శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కోల సతీష్ భయ్యా సతీష్ గంగరబోయిన ఉపేందర్, మట్టి పెల్లి సోమయ్య, స్వాత నాగలక్ష్మి, ఉష, శైలజ, సబితా, సరిత, రేవతి, ప్రవీణ్ కుమార్, సతీష్, మల్లయ్య నాగరాజు రవి, సైదులు పాల్గొన్నారు.

చౌటపల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరం

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని చౌటపల్లిలో మైహోమ్ సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని పరిశ్రమ సీనియర్ జనరల్ మేనేజర్ నాగేశ్వరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ భాగంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని, పరిసర గ్రామాల్లో కూడా మున్ముందు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈశిబిరాన్ని తమ పరిశ్రమ సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఖమ్మం వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈక్యాంపులో న్యూరో, జనరల్ మెడిసిన్, ఎముకలు కీళ్ళ, చిన్నపిల్లల డాక్టర్లు పాల్గొని 850 మందికి ఉచితంగా వైద్యాన్ని అందించి మందులు అందజేశారన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు చైతన్య, సీతారామ్, అనిల్ రెడ్డి, రాకేష్, భార్గవి, సంస్థ మెడికల్ ఆఫీసర్ సాయి కిరణ్, ప్రజా ప్రతినిధులు కుమ్మరికుంట్ల వెంకట నారాయణ, కృష్ణ వేణి నరేష్, సింగారాపు సైదులు,రాంరెడ్డి, లింగయ్య, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు పరిశ్రమ మైన్స్ ఏ.జి.యం.నరేష్ ఏ.జి.యం శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ శ్రీను పాల్గొన్నారు.

అక్రమ వలసదారుల పేరుతో భారత యువకులపై అమెరికా అమానుషాన్ని ఖండించండి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి



అక్రమవలసదారులను ఏ దేశచట్టమైనా అంగీకరించదు కానీ వలస దారులను తిరిగి ఆయాదేశాలకు పంపే విధానం తీవ్ర అభ్యంతకరంగా ఉన్నది. భారత వలసదారులను సరుకులు సరఫరా చేసే యుద్ధ విమానాల్లో కుక్కి తీసుకరావడం అమానుషమైనదని, దీన్ని ఖండిస్తున్నామని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ విమర్శించారు. ఆదివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో చేతులకు గొలుసులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో వలస దారులుగా ఉన్న భారతీయులను కాళ్ళు చేతులకు సంకెళ్లు వేసి యుద్ధ ఖైదీలుగా పంపించడం ఘోరమన్నారు. యుద్ధంలో పట్టుబడిన ఖైదీలను కూడా గౌరవంగా చూడాలని నిబంధనలు ఉన్నాయన్నారు.కానీ అమెరికా అధ్యక్షులు ట్రంప్ యుద్ధ నేరస్తులుగా వలసవాసుల పట్ల వ్యవహరించడం ఖండిస్తున్నామన్నారు.ప్రధాని మోదీ అనుసరించిన ఆర్థిక విధానాలు, నిరుద్యోగాన్ని పెంచి పోషించడం వల్ల గత్యంతరం లేక భారతదేశ యువత వలసవెళ్తుందన్నారు. దీనికి ప్రధాన కారణం భారత నిరుద్యోగ రేటు రోజు రోజుకు పెరగడమేనన్నారు. భారతీయ వలసదారులను గౌరవంగా తీసుకరావడం కోసం కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కనీసం యువతకు ప్రాధాన్యత ఇవ్వకుండా నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా, నిరుద్యోగశాతాన్ని నిరుద్యోగాన్ని పెంచి పెంపొందించే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. వికసిత భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి గణేష్,దయ్యాల మల్లేష్ ,సహాయ కార్యదర్శులు కవిడే సురేష్, ఎండి సలీం, మెట్టు శ్రవణ్, గుడ్డేటి సుర్జిత్, జిల్లా కమిటీ సభ్యులు చెన్న రాజేష్, రత్నం శ్రీకాంత్, వడ్డేమాను విప్లవ్‌కుమార్, బోదాసు నరేష్, శానగొండ రాము, ఎస్కె రియాజ్, పోగుల ఉపేందర్, గడ్డం కనుకరాజు, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎండి నేహాల్ పాల్గొన్నారు.

స్వేరోస్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో కొద్ది రోజుల క్రితం బలుగూరి చిరంజీవి మృతి చెందారు. ఆదివారం వారి కుటుంబాన్ని స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో స్వేరోస్ పలకరింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్వేరోస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ మామిడాల ప్రవీణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు వీరన్నలు పాల్గొని మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం మానవ పరిణామ క్రమంలో జన్మించిన వాడు మరణించక తప్పదు మరణం సర్వసాధారణం అతి చిన్న వయసులో చిరంజీవి మరణం మనందరిని తీవ్ర మనోవేదనకు అంతులేని బాధను కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి భార్య సంధ్యకి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తన తరఫున స్వేరోస్ నెట్వర్క్ తరఫున వ్యక్తం చేస్తున్నానన్నారు. వాస్తవానికి ఇలాంటి కార్యక్రమం భారత దేశంలో కేవలం స్వేరో నెట్వర్క్ మాత్రమే చేపడుతుంది అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సాధారణ జనజీవనంలో వారి ఆరోగ్యాలను నిలబెట్టుటకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తాను నమ్ముతున్నాననారు. ఒకరోజు ఒక చర్చలో డాక్టర్ ఆర్ఎస్పి దృష్టికి వచ్చిన సమస్యకు పరిష్కారం కార్యక్రమం. ఈ కార్యక్రమంలో చేపట్టడంకు స్ఫూర్తి అని అన్నారు. డాక్టర్ ఆర్ఎస్పి ఇచ్చిన స్ఫూర్తితో స్వేరోస్ పలకరింపు కార్యక్రమంను కల్లు, మద్యం, సారతో కాకుండా పళ్ళు, పళ్ళరసాలు, చల్లతో అనే ట్యాగ్ లైన్‌తో చేపడుతున్నామని అన్నారు. మనం చనిపోయిన వారిని తీసుకురాలేమో కానీ బాధలో ఉన్న బాధితుల ఆరోగ్య స్థితిగతులను ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుటకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. మనిషి మందుకు ఎలా బానిస అయినాడు. అంటే పుట్టుక నుండి చావు దాకా ప్రతిక్రియకు మందు అలవాటుగా మారింది మందును మనిషి బాధలో సంతోషంలో ఒక తారక మంత్రంలా ఉపయోగిస్తున్నాడు కానీ ఆ మంత్రం తనమును కాటేస్తుందని విషయం మాత్రం మనిషి గుర్తించడం లేదన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పండ్లు చల్ల అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారమళ్ళ ప్రకాష్,స్వేరో రాష్ట్ర నాయకులు సదన్న,ఆరెకంటి మల్లన్న, స్వామి, శ్రీనివాస్, సుభద్ర, శ్యామల, మచ్చ నరసయ్య, జగన్, ప్రకాష్, దేవన్న, కిరణ్, ఉషన్న, సుంకరి రమేష్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వీరాస్వామి, నాగార్జున, రాకేష్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు పట్ల హర్షం

నవతెలంగాణ-రాజపేట

భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో ఘన విజయం సందర్భంగా రాజపేట మండలంలోని బొందుగుల గ్రామం లో, విజయోత్సవ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ముత్యం రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పుట్ట వీరయ్య, జిల్లా కార్యదర్శి రాజం నగేష్, గ్రామ శాఖ బీజేవైఎం అధ్యక్షుడు బల్ల శ్రీకాంత్,బీజేవైఎం జనరల్ సెక్రెటరీ వట్టెం శ్రీకాంత్, కోనేటి శ్రవణ్ బూత్ అధ్యక్షుల చాపురం శ్రీశైలం, పోణమైన నాగరాజ్, కోనేటి శ్రీరామ్,అమరాజ్ సిద్ధులు,అమరాజు శ్రీనివాస్, బండ ఆంజనేయులు, భాస్కర్, కొత్తోజు నరేష్ పొనమైన రాజు,రాజమైన కుమార్, ముత్యం ఉప్పలయ్య, ముత్యం ప్రవీణ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు సంబరాల్లో పాల్గొన్నారు. ఢిల్లీ శాసనసభ విజయం సాధించిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల రమేష్,కొత్తపల్లి ప్రసాద్, బూత్ అధ్యక్షులు , ప్యాట నగేష్ ,ఓరుగంటి నాగరాజు, బోగ కమలాకర్,యువ మోర్చ మండల అధ్యక్షులు మార్క శివ యాదవ్ ,రేణికుంట మాజీ ఉపసర్పంచ్ బూర్గు శేఖర్ రెడ్డి,మెండు భగవాన్ రెడ్డి,పవన్,సందీప్,కళ్యాణ్, బిల్ల , మల్లేష్, జంగిర్,రాజు, గణేష్,బాబు, భాస్కర్,పెంట రాజు,రవి,ప్రభు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



కులదురహంకార హత్య చేసిన నిందితులను శిక్షించాలి

- సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్. భద్రయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

ఇటీవల జిల్లా కేంద్రంలో వడ్లకొండ కృష్ణ(బంటి)ను కుల దురంకార హత్యకు పాల్పడిన హంతకులను కఠినంగా శిక్షించాలని సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్ భద్రయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం స్థానిక టీపిటిఎఫ్ కార్యాలయంలో 'కుల, మతాంతర ప్రేమ వివాహాలలో పరువుహత్యను నివారించడం ఎలా' అనే అంశంపై ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారబోయిన వెంకట్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ.. బంటి కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలన్నారు. బంటి భార్య భార్గవికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కుల, మతాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం రక్షణ చట్టం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989ని అమలు చేయాలని కోరారు. బంటి హత్య కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలన్నారు. కుల, మతాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు తక్షణ సహాయం కింద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సీపీఐ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, సామాజిక అధ్యయన వేదిక కోరినర్ రేపాక లింగయ్య, సియుసి నాయకులు షేక్ కరీం, డిటిఎఫ్ నాయకులు ఎస్.కె ఉమర్, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి వీరన్న, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు కునుకుంట్ల సైదులు, పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్, సామాజిక కార్యకర్త గుండు వెంకన్న, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు బుద్ద సత్యనారాయణ, డిడిఎఫ్ జిల్లా నాయకులు అనంత భాస్కర్, సామాజిక ఉద్యమకారులునామ నాగయ్య, మాల మానాడు జిల్లా నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యంగా సంతలో వ్యాపారాలు చేస్తే సహించేది లేదు

- నిర్భయంగా రైతులు వ్యాపారాలు చేసుకోవచ్చు
- మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతిమ్మ సుధీర్

నవతెలంగాణ-కోదాడటౌన్



వ్యవసాయ మార్కెట్‌లో రైతులు, వ్యాపారస్తులు నిర్భయంగా వ్యాపారాలు చేసుకోవచ్చని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను వైస్ చైర్మెన్ బషీర్, డైరెక్టర్లతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు. మార్కెట్ యార్డ్‌లో తాగునీరు తోపాటు పశువులకు, వ్యాపారస్తులకు, రైతులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మార్కెట్‌లో సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అనంతరం చిలుకూరులో గల గోడంకు దారి లేదని రైతులు తెలపగా వెళ్లి పరిశీలించమని అన్నారు. రైతులు వాహనాలలో ఆవులను, గేదెలను తీసుకువెళ్తున్నప్పుడు పోలీసు వారు ఆపి ఇబ్బంది పెడుతున్నారని, కొంతమంది బజరంగ్దళ్ వాళ్ళమని చెప్పి ఇబ్బంది పెడుతున్నారని చైర్ పర్సన్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. అలాంటి సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బషీర్, డైరెక్టర్లు వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను, వీరబాబు, సూర్యం, దైవమని, వేణు, కోటయ్య, అమర్ సింగ్, శ్రీను, సెక్రటరీ రాహుల్ మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి కేదారిగౌడ్ ఆర్థికసాయం

నవతెలంగాణ-రాజాపేట

ఇటీవల రాజాపేట గ్రామంలో మరణించిన సీత విట్టలయ్య కుటుంబానికి ఆదివారం స్వాతి చికెన్ సెంటర్ నెమిల కేదారి నరేష్ గౌడ్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు అదేపు ఉపేందర్, అదేపు గణేష్, నేమిలె రమేష్, ఐరెని నవీన్, పొట్టబత్తిని వెంకటేష్, పొట్టబత్తిని భద్రయ్య,అకిరెడ్డి ఆంజనేయులు, సట్టు నాని, గౌటే భాస్కర్, చెరుకు కర్ణకర్, పిండికూర మహేష్, పిండికూర చింటూ, దిడ్డి అవినాష్, ఎర్ర చిన్న, హైమద్, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.